




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :125 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు గురువారం 9 జనవరి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 125 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE THU 9 JANUARY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




# ఏపీ ఇక అభివృద్ధిలో దూసుకుపోతుంది

- విశాఖలో కూటమి సభ
- ఏపీ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానని వెల్లడి
- ఏపీకి, చంద్రబాబుకు కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని స్పష్టీకరణ



వివరాలు 2లో..

## మోదీ నిర్దేశకత్వం, చంద్రబాబు నాయకత్వం... ఇదే మా పంథా



ఒక సదుద్దేశం, ఒక సదాశయం లేకుండా ఒకరు కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు నడిచినా అది ఒక నిరర్థకమైన నడకగా చరిత్రలో నిలిచిపోతుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.. కానీ ఇంకొకరు ఒక సత్సంకల్పంతో, సదాశయంతో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలందరితో మమేకమై

## రాసి పెట్టుకోండి... ఢిల్లీ ఎన్నికల్లో గెలిచేది ఎన్డీయే

- విశాఖలో ప్రధాని మోదీ సభ
- రాష్ట్రానికి ఇవాళ చరిత్రలో మిగిలిపోయే రోజన్న సీఎం చంద్రబాబు
- ఇలాంటి శుభదినం తన జీవితంలో, రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిదని వెల్లడి



## రఘురామ చిత్రహింసల కేసు: విజయపాల్ ను ఒంగోలుకు తరలింపు

- గత ప్రభుత్వ హయాంలో రఘురామకు చిత్రహింసలు
- రిటైర్డ్ సీఐడీ అదనపు ఎస్పీ విజయ్ పాల్ అరెస్ట్
- ఒక్క రోజు పోలీస్ కస్టడీకి అప్పగించిన గుంటూరు కోర్టు

పెన్ పవర్ డెస్క్:ఏపీ అసెంబ్లీ డిప్యూటీ అసెంబ్లీ స్పీకర్ రఘురామకృష్ణరాజు కస్టోడియల్ టార్చర్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న రిటైర్డ్ సీఐడీ అదనపు ఎస్పీ విజయ్ పాల్ ను గుంటూరు కోర్టు ఒక్కరోజు పాటు పోలీస్ కస్టడీకి అప్పగించిన సంగతి తెలిసిందే. బుధవారం నుంచి గురువారం ఉదయం



వివరాలు 2లో..

## ఇక ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉండవు... ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం



- ఇంటర్ పరీక్షల నిర్వహణలో సంస్కరణలు తీసుకొచ్చిన ఏపీ ప్రభుత్వం
- ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలను మాత్రమే బోర్డు నిర్వహిస్తుందని వెల్లడి
- సీబీఎస్ఈ విధానంతో ముందుకు సాగుతామన్న ప్రభుత్వం

వివరాలు 2లో..

## ఈ నెలాఖరు నుంచి ప్రజల్లోనే... జగన్ కీలక నిర్ణయం

- నెల్లూరు జిల్లా వైసీపీ నేతలతో జగన్ సమావేశం
- రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని విమర్శలు
- చంద్రబాబు దుర్మార్గపు పాలనలో మనం ప్రజలకు అండగా ఉండాలని పిలుపు
- జనవరి నెలాఖరు లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యటనకు వస్తానని వెల్లడి

వివరాలు 2లో..



## రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం...

- మార్చి నెలలో దేశవ్యాప్తంగా ప్రారంభం కానున్న స్కీమ్
- రోడ్డు ప్రమాదం జరిగిన ఏడు రోజుల వరకు వైద్యం
- వెల్లడించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



పెన్ పవర్ డెస్క్:రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్యం అందేలా చూడడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం త్వరలోనే కొత్త పథకాన్ని అందుబాటు లోకి తీసుకురాబోతోంది. ఈ పథకం కింద రూ. 1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యాన్ని పొందవచ్చని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ప్రకటించారు. మార్చి నాటికి దేశవ్యాప్తంగా ఈ పథకం అందుబాటులోకి వస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదం జరిగిన 7 రోజుల దాకా రూ. 1.5 లక్షల వరకు వైద్యాన్ని పొందే

వివరాలు 2లో..

## చంద్రబాబు భద్రత మరింత కట్టుదిట్టం.. అదనంగా కమెండోలతో కౌంటర్ యాక్షన్ టీమ్

- ఇప్పటికే చంద్రబాబుకు ఎన్ఎస్జీ, ఎస్ఎస్జీ, స్థానిక బలగాలతో భద్రత
- విదేశాల్లో శిక్షణ పొందిన కమెండోలతో భద్రత పెంపు
- దాడి చేసిన వారిని తుదముట్టించడమే ఈ కమెండోల లక్ష్యం

పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు భద్రత మరింత కట్టుదిట్టమయింది. ఆయన భద్రతావలయంలోకి కౌంటర్ యాక్షన్ బృందాలు వచ్చాయి. ఆయన భద్రతలో ఉండే ఎన్ఎస్జీ, ఎస్ఎస్జీ, స్థానిక సాయుధ బలగాలకు అదనంగా ఆరుగురు కమెండోలతో కౌంటర్ యాక్షన్ టీమ్ ను ఏర్పాటు చేశారు. ఈ టీమ్ కు ఎస్పీజీ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారు. చంద్రబాబుకు మావోయిస్టుల

వివరాలు 2లో..





## ఉచిత పథకాలకు డబ్బులు ఉంటాయి.. కానీ జడ్జిల జీతాలకు ఉండవా?

- రాష్ట్ర ప్రభుత్వాలపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం
- ఢిల్లీ ఎన్నికల్లో గెలుపు కోసం రాజకీయ పార్టీలు ప్రకటిస్తున్న హామీలను ప్రస్తావించిన కోర్టు
- జడ్జిల జీతాలు, రిటైర్‌మెంట్ ప్రయోజనాలపై విచారం వ్యక్తం చేస్తూ దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా కీలక వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:న్యాయమూర్తుల జీతాలు, పెన్షన్ల చెల్లింపులో నిర్లక్ష్యం వహిస్తూ ఉచిత పథకాలకు మాత్రం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

వివరాలు 2లో..

## మోదీ వైజాగ్ పర్యటన నేపథ్యంలో షర్మిల ట్వీట్

- విభజన హామీలపై చేసిన మోసాలపై నిలదీసేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారన్న షర్మిల
- ప్రత్యేక హోదాను అటకెక్కించారని విమర్శ
- వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని మండిపాటు

పెన్ పవర్ డెస్క్: ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటనకు వస్తున్నారు. ఈ సందర్భంగా రూ. 2 లక్షల కోట్లకు పైగా అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేయనున్నారు.



వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

## భయం కాదు జాగ్రత్త అవసరం

అదిగో పులి అంటే ఇదిగో తోక అంటూ సామాజిక మాధ్యమాల్లో బాధ్యతారహితంగా పోస్టులు పెట్టేవారి పుణ్యమాని హెచ్ఎంపివి పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగిపోతోంది. నిజానికి అనేక ఆసియా దేశాలకు ఇది శీతాకాలం. ఇన్ఫ్లూయెంజా, మైక్రోప్లాస్మా, నిమోనియా వంటి వ్యాధులు ప్రబలి, జలుబు, దగ్గు, ఇతర శ్వాసకోశ వ్యాధులతో జనం బాధపడటం సహజం. రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే పిల్లలూ, పెద్దలూ త్వరితగతిన ఇలాంటి వ్యాధులకు లోనవుతూ ఉంటారు. కోవిడ్ వ్యాప్తి చెందిన తొలినాళ్లలో అవగాహన లేమివల్ల ప్రజలను అప్రమత్తం చేయడంలోనూ, సరైన నిరోధక చర్యలు చేపట్టడంలోనూ జరిగిన జాప్యం లక్షలాదిమంది ప్రాణాలను బలిగొనడానికి కారణమైంది. మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని తెలిస్తే, ఆందోళన చెందడం సహజం. అయితే, గత ఏడాదితో పోలిస్తే తమ దేశంలో హెచ్ఎంపివి కేసులు తగ్గాయంటూ చైనా గణాంకాలతోసహా పేర్కొంటూ ఉండగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఇప్పటి వరకూ హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించకపోవడాన్ని బట్టి హెచ్ఎంపివి అంత ప్రమాదకరమైన వైరస్ కాదని తెలుస్తోంది. ఈ సూక్ష్మక్రిముల బారిన పడినవారు కోవిడ్ లాగానే శ్వాసకోశ వ్యాధులకు లోనవుతారని తేలినా, ఇప్పటివరకూ దీనికి వ్యాక్సిన్ కనిపెట్టకపోవడం వైద్య ఆరోగ్య శాఖ ఉదాసీన వైఖరికి ఉదాహరణ.కరోనా మహమ్మారి విలయతాండవం సృష్టించి ఐదేళ్లు గడిచినా, ఇప్పటికీ ఆ పేరు వింటే చాలు వెన్నులోంచి వణుకు పుడుతుంది. ప్రపంచవ్యాప్తంగా ఈ మహమ్మారి వైరస్ లక్షలాది మందిని కబళించింది. దీని బారినపడి బతికి బట్టకట్టినవారు ఉన్నా, దాని ప్రభావంతో ఇప్పటికీ పడరాని పాట్లు పడుతున్నారన్నది తోసిపుచ్చలేని నిజం. మళ్లీ అలాంటి వైరస్ ఒకటి వెలుగు చూసిందనీ, మానవాళిని తుదముట్టించేందుకు ముంచుకువస్తోందని తెలిస్తే ఎలా ఉంటుంది? ఇప్పుడా పరిస్థితి ప్రజానీకానికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది. కరోనా వైరస్‌కు పుట్టినిల్లయిన చైనాలోనే హెచ్ఎంపివి అనే కొత్తరకం వైరస్ పుట్టి, విస్తృతంగా వ్యాప్తి చెందుతోందని, దీని బారినపడిన జనం వేల సంఖ్యలో ఆస్పత్రులలో చేరుతున్నారని సామాజిక మాధ్యమాల్లో వెల్లువలా పోస్టవుతున్న వీడియోలను చూసి జనం బెంబేలెత్తిపోతున్నారు.తాజాగా బెంగళూరులోను, అహ్మదాబాద్‌లోను వెలుగుచూసిందన్న వార్తలు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. బెంగళూరులోని ఒక ఆస్పత్రిలో ఎనిమిది నెలలు, మూడు నెలలు వయసున్న ఇద్దరు పసికందులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, హెచ్ఎంపివి జాడలు బయటపడ్డాయని ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ సంస్థ వెల్లడించింది. ఇండియాలోనే కాకుండా, అనేక దేశాల్లో జనావళి ఈ వైరస్ గురించి చర్చించుకోవడం, ఆందోళన చెందడం కొన్ని రోజులుగా జరుగుతోంది. ఇటీవల చైనాలోనూ, తాజాగా బెంగళూరు, అహ్మదాబాద్ నగరాల్లోనూ వెలుగు చూసిందని చెబుతున్న హ్యూమన్ మెటానిమో వైరస్ (హెచ్ఎంపివి) కోవిడ్ లా ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చినదేమీ కాదు. దీని జాడలు 2001లోనే నెదర్లాండ్స్‌లో బయటపడ్డాయి. 2018లో ప్రపంచవ్యాప్తంగా ఆస్పత్రిపాలైన చిన్నారుల్లో మూడు నుంచి పది శాతం మంది హెచ్ఎంపివి బారిన పడినట్లు ఒక అధ్యయనంలో తేలింది. దీనిని బట్టి ఈ వైరస్ ప్రపంచానికి పాతదేనని స్పష్టమవుతోంది.చైనాలో హెచ్ఎంపివి కేసులు పెరుగుతున్నట్లుగా వస్తున్న వార్తలపై తక్షణమే స్పందించి, ప్రపంచ ఆరోగ్య సంస్థను వివరాలకోసం అడగడం భారత ప్రభుత్వం అప్రమత్తతను తెలియజేస్తోంది. దీనికి తోడు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ రంగంలోకి దిగి, జాయింట్ మానిటరింగ్ గ్రూప్ సమావేశం నిర్వహించి, హెచ్ఎంపివి వ్యాప్తి, నివారణపై తీసుకోవలసిన చర్యల గురించి చర్చించింది. దేశవ్యాప్తంగా ఆరోగ్యశాఖాధికారులు పలు ప్రాంతాల్లో వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నారు. బెంగళూరులో హెచ్ఎంపివి వైరస్ సోకిన ఇద్దరు పసికందుల్లో ఒకరు ఇప్పటికే ఆస్పత్రినుంచి డిశ్చార్జ్ కాగా, మరొకరిలో వ్యాధి తగ్గుముఖం పట్టిందన్న విషయం గమనార్హం. పైగా ఈ ఇద్దరికీ విదేశాల నుంచి వచ్చినవారివల్ల ఈ వైరస్ సోకలేదన్న ఆరోగ్య శాఖ ప్రకటనను బట్టి, కోవిడ్ మాదిరిగా హెచ్ఎంపివి ఇప్పటికిప్పుడు చైనా నుంచి దిగుమతైన వైరస్ కాదన్న సంగతి స్పష్టమవుతోంది.వ్యాధులవ్యాప్తి అంతగా లేనప్పటికీ గత కోవిడ్ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని హెచ్ఎంపివి వ్యాప్తిని అరికట్టేందుకు చైనా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోందని అక్కడి అధికార మీడియా వెల్లడించడం ఊరట కలిగించే విషయం. ఏదిఏమైనా, హెచ్ఎంపివి వైరస్ జాడలు మన దేశంలోనూ బయటపడిన నేపథ్యంలో మరింత వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం అవసరం. వ్యాధి నిర్ధారణ కేంద్రాలను ఏర్పాటు చేసి, హెచ్ఎంపివి జాడ కనిపెట్టి, ఈ మహమ్మారిని మొగ్గలోనే తుంచేందుకు ప్రభుత్వాలు నడుం బిగించాలి. ప్రజలు తమ వంతు బాధ్యతగా స్వీయ రక్షణ చర్యలు చేపట్టడం అత్యంత ఆవశ్యకం.

## ఈ నెలాఖరు నుంచి ప్రజల్లోనే...
# జగన్ కీలక నిర్ణయం

**పెన్ పవర్ డెస్క్:**వైసీపీ అధినేత జగన్ ఇవాళ తాడేపల్లిలో నెల్లూరు జిల్లా వైసీపీ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని, చంద్రబాబు దుర్మార్గపు పరిపాలన వల్ల మనం ప్రజలకు తోడుగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.
మన పాలనలో అన్నీ ఇంటివద్దనే డోర్ డెలివరీ చేశాం... కానీ ఇప్పుడు ప్రజలు టీడీపీ నాయకుల వద్దకు తిరగాల్సిన పరిస్థితి వచ్చిందని జగన్ వ్యాఖ్యానించారు. ఇలాంటి సమయంలో మనమంతా ప్రజలకు అండగా నిలవాలని నేతలకు కర్తవ్యబోధ చేశారు.
తాను కూడా ప్రజల్లోకి వస్తానని జగన్ వెల్లడించారు. జనవరి నెలాఖరు నుంచి లేదా ఫిబ్రవరి నుంచి జిల్లాల పర్యటనకు వస్తానని ప్రకటించారు. ప్రతి వారంలో 3 రోజులు ఒక పార్లమెంటు స్థానంలో మకాం వేస్తానని, ప్రతి రోజు రెండు అసెంబ్లీ నియోజకవర్గాల కార్యకర్తలతో సమావేశమవుతానని వెల్లడించారు. బూత్ స్థాయి నుంచి ప్రతి కమిటీ బలోపేతం కావాలని, సోషల్ మీడియాను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. ఇవాళ మనం కేవలం చంద్రబాబుతోనే యుద్ధం చేయడంలేదు, కుళ్లిపోయిన మీడియాతోనూ యుద్ధం చేస్తున్నాం అని వ్యాఖ్యానించారు. అందుకే పార్టీలో ప్రతి ఒక్కరూ సోషల్ మీడియా ప్రాధాన్యత గుర్తించాలని జగన్ స్పష్టం చేశారు.

## ఇక ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉండవు... ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం

**పెన్ పవర్ డెస్క్:**ఇంటర్ పరీక్షల నిర్వహణలో ఏపీ ప్రభుత్వం సంస్కరణలను తీసుకొచ్చింది. వచ్చే ఏడాది నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉండవని వెల్లడించింది. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఇంటర్ విద్యామండలి కార్యదర్శి కృతికా శుక్లా తెలిపారు. జాతీయ కరికులం చట్టాన్ని అనుసరించి సంస్కరణలు చేపట్టినట్టు వెల్లడించారు. సైన్స్, ఆర్ట్స్, లాంగ్వేజెస్ సబ్జెక్టుల్లో సంస్కరణలు అమలు చేస్తామని కృతికా శుక్లా తెలిపారు. రానున్న విద్యా సంవత్సరం (2025-26) నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో ఎన్సీఈఆర్టీ పుస్తకాలను పెడుతున్నామని... దీనివల్ల నీట్, జేఈఈ వంటి జాతీయ పోటీ పరీక్షలకు సులభతరం అవుతుందని చెప్పారు. సీబీఎస్ఈ విధానంతో ముందుకు సాగుతామని అన్నారు.సంస్కరణల్లో భాగంగానే ఇంటర్ ఫస్టియర్ పబ్లిక్ పరీక్షలను తొలగించామని తెలిపారు. తొలి సంవత్సరం పరీక్షలను ఆయా కాలేజీలే అంతర్గతంగా నిర్వహిస్తాయని... ఇంటర్ సెకండియర్ పరీక్షలను మాత్రం ఇంటర్ బోర్డు నిర్వహిస్తుందని చెప్పారు. సంస్కరణలపై ఈ నెల 26 లోగా సలహాలు, సూచనలు పంపవచ్చని తెలిపారు.

# ఏపీ ఇక అభివృద్ధిలో దూసుకుపోతుంది

విశాఖ సభలో ప్రధాని నరేంద్ర మోదీ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. ఇక్కడి సింహాచల వరాహ నరసింహస్వామికి ప్రణామాలు ఆచరిస్తున్నానని తెలిపారు. ఏపీ ప్రజలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు వెల్లడించారు. తాను మూడోసారి ప్రధానిగా ఎన్నికవడంలో ఏపీ ప్రజలు చూపించి ప్రేమాభిమానాలు మరువలేనని అన్నారు.
చంద్రబాబు ప్రసంగంలోని ప్రతి మాట వెనుక ఉన్న భావం అర్థమైందని... ఏపీకి సంబంధించి ప్రజలు, ముఖ్యమంత్రి ఏ విధంగా అయితే విశ్వాసం చూపిస్తున్నారో, ఆ విశ్వాసానికి ఎక్కడా భంగం కలగకుండా మీ లక్ష్యాలన్నింటినీ సాకారం చేసేందుకు కృషి చేస్తానని మోదీ స్పష్టం చేశారు. "ఇవాళ ఆంధ్ర ప్రజల స్వాగతం, ఆశీర్వాదాలు చూశాను. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తాను. ఏపీ అభివృద్ధితో దేశం కూడా అభివృద్ధి చెందుతుంది. 2047 నాటికి ఏపీ 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా ఎదగాలన్న లక్ష్యానికి తోడ్పాటు అందిస్తాం. చంద్రబాబు నాయకత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాన్ని చేరుకోవడానికి కేంద్ర ప్రభుత్వం భుజం భుజం కలిపి నడుస్తుంది. అందుకే లక్షల కోట్ల విలువైన పథకాలతో ఏపీపై కేంద్రం ప్రత్యేకంగా దృష్టి సారించింది.
నేడు రూ.2 లక్షల కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది. ఈ ప్రాజెక్టులు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేర్చుతాయి. ఏపీ ప్రజల సృజనాత్మకత వల్ల రాష్ట్రం ఐటీ, టెక్నాలజీకి ఒక పెద్ద కేంద్రంగా మారింది. ఏపీకి ఇప్పుడు సమయం వచ్చింది. సరికొత్త టెక్నాలజీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కేంద్రబిందువుగా మారాలి. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలకు ఏపీ సారథ్యం వహించాలి. ఏపీలో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ హైడ్రోజన్ కూడా అలాంటి అభివృద్ధి చెందే ప్రాజెక్టే. దేశంలో 2023లో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టును ప్రారంభించాం. 2030 నాటికి ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ను మనదేశంలో ఉత్పత్తి చేయాలి అనేది మా లక్ష్యం. అందుకోసం ప్రారంభ దశలోనే రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్ లను తీసుకువస్తున్నాం. అందులో ఒకటి మన విశాఖ ప్రాంతంలో వస్తోంది. భవిష్యత్తులో విశాఖ నగరం ప్రపంచంలోనే అత్యధికంగా గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేసే నగరంగా నిలుస్తుంది. ఈ గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా అనేక ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ఏపీలో మాన్యుఫ్యాక్చరింగ్ వ్యవస్థ కూడా అభివృద్ధి జరుగుతుంది. ఇక, నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేసే అదృష్టం నాకు దక్కింది. ఏపీలో పట్టణీకరణ కొత్త పుంతలు తొక్కనుంది. కృష్ణపట్నంలో క్రిస్ సిటీ ప్రాజెక్టు వల్ల లక్ష మందికి ఉద్యోగ ఉపాధి కలుగుతుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్ కు పునాదిరాయి వేశాం. ఏపీ అభివృద్ధిలో ఈ రైల్వే జోన్ కూడా కీలకం కానుంది. విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు ద్వారా ఆంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వే స్టేషన్లను ఆధునీకకరిస్తున్నాం. విశాఖ తీరం వందల ఏళ్లుగా ఎగుమతులు, దిగుమతుల్లో ప్రధాన పాత్ర పోషిస్తోంది. సాగర సంబంధింత అవకాశాలను పూర్తిగా వినియోగించుకోవడం ద్వారా అభివృద్ధికి బాటలు వేసుకోవచ్చు. వికసిత్ ఆంధ్రకు కేంద్రం సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది" అని ప్రధాని మోదీ విశాఖ సభ ద్వారా భరోసా ఇచ్చారు.

# రాసి పెట్టుకోండి... ఢిల్లీ ఎన్నికల్లో గెలిచేది ఎన్డీయే

విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న రోడ్ షో అదిరిపోయిందని, బ్రహ్మాండంగా జరిగిందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఈ రోజు మన రాష్ట్రానికి చరిత్రలో మిగిలిపోయే రోజు అని అభివర్ణించారు. ప్రధాని చేతుల మీదుగా రూ.2,08,548 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఇవాళ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశాం అని వెల్లడించారు. ఇలాంటి శుభదినం నా జీవితంలో, ఆంధ్రరాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా జరిగిందని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలో అండగా ఉన్న ప్రధాని మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. "చిరకాల వాంఛ అయిన విశాఖ రైల్వే జోన్ కు గత ప్రభుత్వం భూమి ఇవ్వలేదు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రధానమంత్రి ఆశీస్సులతో విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అయ్యాయి. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్ కోసం రూ.1877 కోట్ల పెట్టుబడి పెడుతున్నాం. కృష్ణపట్నం వద్ద క్రిష్ సిటీ కోసం రూ.2,300 కోట్ల పెట్టుబడులు పెడుతున్నాం.
రూ.6,177 కోట్లతో ఏడు రైల్వే ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశాం. మూడు రైల్వే ప్రాజెక్టులు ప్రారంభిస్తున్నాం. ఏడు జాతీయ రహదారులకు ప్రారంభోత్సవం చేస్తున్నాం. మా ప్రభుత్వం వచ్చి ఏడు నెలలే అయింది. ఎన్నికలయ్యాక మోదీ మొదటిసారిగా రాష్ట్రానికి వచ్చారు. రావడంతోనే రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారంటే... ఆంధ్ర రాష్ట్రమంతా వినిపించేలా గట్టిగా చప్పట్లు కొట్టి ఆయనను అభినందించాలి.
అనునిత్యం అండగా నిలుస్తూ, అసాధ్యాని సుసాధ్యం చేస్తున్న వ్యక్తి నరేంద్ర మోదీ. మోదీ అభిమానం ఉత్తరాదికే పరిమితం అని కొందరు మాట్లాడుతున్నారు... కానీ దేశం, ప్రపంచం మొత్తం మెచ్చే నాయకుడు ప్రధాని మోదీ. మొన్నటి ఎన్నికల్లో మోదీ, మిత్రుడు పవన్ కల్యాణ్, నేను కలిశాం. నేను నాలుగున్నర దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నాను. కానీ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ కూడా ఇంత భారీ స్థాయిలో గెలవలేదు. 93 శాతం స్ట్రయిక్ రేట్, 57 శాతం ఓట్లేశారు, 175కి 164 సీట్లు గెలిచాం. 25కి 21 పార్లమెంటు సీట్లు గెలిచాం. భవిష్యత్తులో ఎప్పుడూ కూడా ఏపీలో ఈ కాంబినేషన్ ఉంటుంది... దేశ రాజకీయాల్లో మోదీనే ప్రధానిగా ఉంటారు.
ఇటీవల హర్యానాలో, మహారాష్ట్రలో ఎన్నికలు జరిగాయి... ఈ రెండు చోట్ల ఎన్డీయే కూటమి తిరుగులేని విజయం సాధించింది. రేపు ఢిల్లీ ఎన్నికలు వస్తున్నాయి.... రాసిపెట్టుకోండి.... ఢిల్లీలో గెలవబోయేది ఎన్డీయే. దానికి కారణం నరేంద్ర మోదీ. దేశం కోసం పనిచేస్తే ప్రజలందరూ వెంట నిలుస్తారు. ఇందుకు ఇవాల్టి సభలో మోదీ మోదీ నినాదాలే అందుకు నిదర్శనం. సంస్కరణలు, సుపరిపాలనతో దేశాన్ని మోదీ ముందుకు తీసుకువెళుతున్నారు. పీఎం కిసాన్ కింద రైతులకు ఏడాది రూ.6 వేలు ఇస్తున్నారు. కొవిడ్ సమయంలో ప్రారంభించిన రూ.5 కేజీల బియ్యం పథకాన్ని ఇవాళ కూడా కొనసాగిస్తున్నారు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చడానికి మేకిన్ ఇండియా, స్టార్టప్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్కిల్ ఇండియా, గతి శక్తి వంటి విప్లవాత్మక కార్యక్రమాలతో దేశాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. ఇళ్లు లేని కోట్లాది పేదలకు ఇళ్లు కట్టించారు.
జనవరి 1న ప్రత్యేకంగా క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేసి నేను రైతులతోనే ఉంటాను అని చెప్పిన వ్యక్తి నరేంద్ర మోదీ. నాలుగు కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా పీఎం ఫసల్ బీమా పథకం అమలు చేస్తున్నారు. రూ.3,850 కోట్లతో ఎరువుల సబ్సిడీ కొనసాగించాలని క్యాబినెట్ లో నిర్ణయించారు. పేదల కోసం పీఎం సూర్యఘర్, కుసుమ్ వంటి పథకాలు తీసుకువచ్చారు. ఎవరి ఇంటిపై వారే సౌర శక్తిని ఉపయోగించుకుని కరెంటు తయారుచేసుకునే పథకాలు ఇవి. భవిష్యత్తులో కరెంటు చార్జీల భారం లేకుండా పేదలకు అండగా నిలిచే పథకాలు తీసుకువచ్చారు. ఇవన్నీ ఏడు నెలల్లో చేయగలిగారు. వారి విధానం... సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్... ఇదే నినాదంతో ముందుకు వెళుతున్నారు. 2014లో భారత ఆర్థిక వ్యవస్థ 11వ స్థానంలో ఉంటే, ఇప్పుడు ఐదో స్థానంలో ఉంది. 2029కి మూడో స్థానంలోకి వచ్చే భారతదేశం... 2047 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థికవ్యవస్థగా ఎదుగుతుంది. ఇది వేరేవాళ్లకు సాధ్యం కాదు... ఒక్క నరేంద్ర మోదీకే సాధ్యం. మన రాష్ట్రానికి వస్తే... విభజన జరిగినప్పుడు న్యాయం జరగలేదని చెప్పి, న్యాయం చేయాలని చర్యలు తీసుకున్న వ్యక్తి మోదీ. పోలవరం పూర్తి కావాలంటే తెలంగాణలోని ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్ కు ఇవ్వాలని చెప్పి, ఆ ఏడు మండలాలు ఇచ్చిన తర్వాతే పార్లమెంటు సమావేశాలు పెట్టిన వ్యక్తి మోదీ.
2014-19లో ఐఐటీ, ఐఐఎం, నిట్, ఎయిమ్స్, ట్రైబల్ వర్సిటీ, సెంట్రల్ వర్సిటీ... ఇవన్నీ నరేంద్ర మోదీ నాయకత్వంలోనే వచ్చాయి. ఏపీలో అనేక పథకాలు తీసుకువచ్చాం. త్వరలోనే మెగా డీఎస్సీ ఇంటర్వ్యూలకు పిలుస్తాం. ఇవన్నీ కాకుండా సూపర్ సిక్స్ హామీలన్నీ పూర్తి చేసే బాధ్యత ఎన్డీయే సర్కారు తీసుకుంటుంది. సమస్యలు ఉన్నాయి, కష్టాలు ఉన్నాయి... అన్నింటినీ అధిగమిస్తాం. అభివృద్ధిని, సంక్షేమాన్ని రెండు కూడా సుపరిపాలనతో ముందుకు తీసుకెళతాం. రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. అటు కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ మన బ్రాండ్ ఇమేజి పెంచుకుంటున్నాం. దేశానికి ముంబయి ఎలా ఆర్థిక రాజధానిగా ఉందో, విశాఖ మన రాష్ట్రానికి ఆర్థిక రాజధాని. ఇవాళ అరకు కాఫీ వరల్డ్ ఫేమస్ అయిందంటే మన ప్రధాని చూపించిన చొరవే కారణం. మోదీ సర్... మీరే నాకు ఎల్లప్పుడూ స్ఫూర్తి. నాడు అమరావతికి మీరు శంకుస్థాపన చేశారు. ఆనాడు ఎక్కడ అమరావతి ఆగిపోయిందే అక్కడ్నుంచే ముందుకు తీసుకెళుతున్నాం. కలను నిజం చేస్తాం" అని చంద్రబాబు వివరించారు.

## మోదీ నిర్దేశకత్వం, చంద్రబాబు నాయకత్వం... ఇదే మా పంథా

మొదటి పేజీ తరువాయి

వారందరినీ ఏకతాటిపై నడిపిస్తే అది ఆత్మనిర్భర్ భారత్ అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇవాళ విశాఖలో ప్రధాని నరేంద్ర మోదీ హాజరైన ప్రజావేదిక సభకు పవన్ కల్యాణ్ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. "కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రజలకు వారి పరిసరాల శుభ్రత భాధ్యతను తెలియజేస్తే అది స్వచ్ఛ భారత్ అవుతుంది. అదే కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు ప్రజల్లో ధైర్యసాహసాలు నింపితే అది ఒక బలిష్టమైన, పటిష్టమైన భారత్ అవుతుంది. అది ఒక రోజున అఖండ భారత్ అయి తీరుతుంది. భారత్ ను ప్రపంచ దేశాల్లో మూడో బలమైన ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేలా నడిపిస్తున్న మన ప్రియతమ ప్రధానికి నా తరఫున, ఐదు కోట్ల మంది ఆంధ్రుల తరఫున హృదయపూర్వక నమస్కారాలు. విద్యార్థి నాయకుడిగా రాజకీయాల్లోకి ప్రవేశించి, రెవెన్యూ మంత్రిగా, ఆర్థికమంత్రిగా అంచెలంచెలుగా ఎదిగి, టీడీపీ రథ సారథి అయి, నాలుగోసారి ముఖ్యమంత్రి అయి, తెలుగు ప్రజలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాజకీయ ఉద్ధండులు అయిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు నా హృదయపూర్వక నమస్కారాలు. నా సహచర మంత్రి నారా లోకేశ్ కు, ఎన్డీయే కూటమి ఎమ్మెల్యేలు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి, బీజేపీ నేతలకు పేరుపేరునా నమస్కారాలు. మాకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు పేరుపేరునా నమస్కారాలు. ప్రధాని మోదీ 7 లక్షల మందికి ఉపాధి కల్పించే రూ.2.10 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. అవినీతితో కూరుకుపోయి, ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక విలవిల్లాడుతున్న తరుణంలో మీరు మా కోసం నిలబడ్డారు. లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులతో మాకు అండగా నిలుస్తున్నందుకు ప్రధాని మోదీకి ధన్యవాదాలు. 24 గంటలు తాగునీరు, మారుమూల గిరిజన గ్రామాలకు రోడ్లు వేయగలుగుతున్నామంటే అందుకు కారణం మోదీ గారు వెన్నుతట్టి మద్దతుగా నిలుస్తున్నారు. గత ఐదేళ్ల అవినీతి, అరాచక పాలనతో ఏపీ అంధకారంలో మునిగిపోయినప్పుడు... ఆంధ్రాకు ఇక ఎలాంటి అవకాశమే లేదు అనుకున్న సమయంలో... ఇటువంటి స్థితి నుంచి అభివృద్ధి అంటే ఆంధ్రానే అనుకునేలా చంద్రబాబు నాయకత్వంతో ప్రధాని మోదీ నిర్దేశకత్వంలో వారి సూచనలు, సలహాలతో మా మంత్రి వర్గం, కార్యకర్తలు అభివృద్ధిలో భాగమవుతాం. ప్రజలు మాపై నమ్మకం పెట్టారు....ఆ నమ్మకం ఫలితమే ఇవాళ రూ.2 లక్షల కోట్లకు పైగా పనులు రాష్ట్రానికి వచ్చాయి. ఈ దేశాన్ని మరింత ప్రగతి పథంలో నడిపించేలా ప్రధాని మోదీకి ఆ లక్ష్మీనరసింహస్వామి దీర్ఘాయుష్షును ఇవ్వాలని కోరుకుంటున్నాను" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## మోదీ వైజాగ్ పర్యటన నేపథ్యంలో షర్మిల ట్వీట్

- మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల స్పందిస్తూ ఎన్డీయే ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.
'చంద్రబాబు గారు... మీరు మోదీ కోసం ఎదురు చూస్తుంటే... ఆయన ఇచ్చిన వాగ్దానాల కోసం రాష్ట్రం ఎదురు చూస్తోంది. విభజన హామీలపై చేసిన మోసాలపై నిలదీసేందుకు ప్రజానీకం ఎదురు చూస్తోంది. తిరుపతి వేదికగా మీ సమక్షంలోనే రాష్ట్రానికి 10 ఏళ్లు ప్రత్యేక హోదా అన్నారు. 10 ఏళ్లు కాదు 15 ఏళ్లు కావాలని మీరు అడిగారు. మాటలు కోటలు దాటాయి తప్పిస్తే... చేతలకు దిక్కులేదు. రాష్ట్రానికి సంజీవని లాంటి హోదా హామీని అందరు కలిసి ఆటకెక్కించారు' అని షర్మిల విమర్శించారు.వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చిన పాపాన పోలేదని షర్మిల దుయ్యబట్టారు. ఢిల్లీని తలదన్నే రాజధాని కట్టలేదని, పారిశ్రామిక కారిడార్ల స్థాపన జరగలేదని, 10 ఏళ్లు దాటినా పోలవరం నుంచి చుక్క నీరు పారలేదని, కడప స్టీల్ కట్టలేదని, విశాఖ ఉక్కును రక్షించలేదని విమర్శించారు.
ఏటా 2 కోట్ల ఉద్యోగాల్లో కనీసం లక్ష ఉద్యోగాలు కూడా రాష్ట్రానికి ఇచ్చింది లేదని మోదీపై విమర్శలు గుప్పించారు. విశాఖకు వస్తున్న ప్రధాని మోదీతో ప్రత్యేక హోదా ప్రకటన చేయించాలని, విభజన హామీలపై క్లారిటీ ఇప్పించాలని, విశాఖ స్టీల్ ప్రైవేటీకరణ లేదని ప్రకటన చేయించాలని చంద్రబాబు, పవన్ కల్యాణ్ ను కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని అన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.5 లక్షల వరకు నగదు రహిత వైద్యం...

- మొదటి పేజీ తరువాయి

అవకాశం ఉంటుందని ఆయన వివరించారు. అన్ని రకాల రోడ్లపై మోటారు వాహనాల కారణంగా జరిగే ప్రమాదాలకు ఇది వర్తిస్తుందని గడ్కరీ వివరించారు.రోడ్డు ప్రమాదం తర్వాత బాధితులకు అత్యంత కీలకమైన 'గోల్డెన్ అవర్' సమయంలో వైద్య సహాయాన్ని అందించడమే ఈ పథకం లక్ష్యమని గడ్కరీ తెలిపారు. నేషనల్ హెల్త్ అథారిటీ (ఎన్‌హెచ్ఏ) ఈ స్కీమ్‌ను అమలు చేస్తుందని తెలిపారు. పోలీసులు, హాస్పిటల్స్, ప్రభుత్వ వైద్య సంస్థల సహకారం తీసుకోనున్నట్టు గడ్కరీ వెల్లడించారు. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ, ఈ-డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్ట్ (ఈఏడీఆర్) అప్లికేషన్, ఎన్‌హెచ్ఏ ట్రాన్సాక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఈ మూడింటితో అనుసంధానించిన ఐటీ ప్లాట్‌ఫామ్ ద్వారా ఈ పథకం కార్యకలాపాలు నిర్వహించనున్నట్టు వివరించారు.ఈ పథకం పైలట్ ప్రాజెక్టు 2024 మార్చి 14న చండీగఢ్‌లో ప్రారంభమైందని, ఆ తర్వాత ఆరు ఇతర రాష్ట్రాలకు విస్తరించామని గడ్కరీ వెల్లడించారు. దేశంలో ఏకంగా 22 లక్షల మంది డ్రైవర్ల కొరత ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## చంద్రబాబు భద్రత మరింత కట్టుదిట్టం.. అదనంగా కమెండోలతో కౌంటర్ యాక్షన్ టీమ్

- మొదటి పేజీ తరువాయి

నుంచి ముప్పు ఉన్న నేపథ్యంలో ఆయన భద్రతను కట్టుదిట్టం చేశారు. మన దేశంలో బ్లాక్ క్యాట్ కమెండోలు, ఎన్ఎస్జీ సెక్యూరిటీ కలిగిన అతికొద్ది మంది వ్యక్తుల్లో చంద్రబాబు ఒకరు.
చంద్రబాబు భద్రతలో మూడు వలయాలు ఉంటాయి. తొలి వలయంలో ఎన్ఎస్జీ, రెండో వలయంలో ఎస్ఎస్జీ, మూడో వలయంలో దూరంగా ఆరుగురు కౌంటర్ యాక్షన్ కమెండోలు ఉంటారు. ఏదైనా జరిగితే ఎన్ఎస్జీ, ఎస్ఎస్జీ బృందాలు చంద్రబాబును వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారు. కౌంటర్ యాక్షన్ టీమ్ మాత్రం దాడికి వచ్చిన వారిని వదలకుండా, వారిని తుదముట్టిస్తుంది. ఈ మేరకు వారికి శిక్షణ ఇచ్చారు. విదేశాలతో పాటు, దేశంలో వివిధ అత్యుత్తమ శిక్షణ ఇచ్చే కేంద్రాలలో వీరికి శిక్షణ ఇప్పించారు. నిన్నటి నుంచి వీరు అధికారికంగా చంద్రబాబు భద్రతావలయంలో చేరారు.

## ఉచిత పథకాలకు డబ్బులు ఉంటాయి.. కానీ జడ్జిల జీతాలకు ఉండవా?

- మొదటి పేజీ తరువాయి

"ఉచితాలకు డబ్బులు ఉంటాయి కానీ జడ్జిల జీతాల చెల్లింపునకు మాత్రం ఉండవా?" అని నిలదీసింది. దేశంలోని న్యాయమూర్తులకు చాలీచాలని జీతాలు, పదవీ విరమణ అనంతరం అందుతున్న అరకొర ప్రయోజనాలపై విచారం వ్యక్తం చేస్తూ అఖిల భారత న్యాయమూర్తుల సంఘం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా జడ్జిలు బీఆర్ గవాయ్, ఏజీ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.ఇటీవలి జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమి ప్రకటించిన 'లడ్కీ బెహన్' పథకం, ఢిల్లీ ఎన్నికల నేపథ్యంలో ఆప్ ప్రకటించిన 'మహిళా సమ్మాన్ యోజన', కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆర్థిక హామీలను ఈ సందర్భంగా ధర్మాసనం ప్రస్తావించింది. "జడ్జిలకు జీతాలు చెల్లించే విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు తరచుగా ఆర్థిక పరిమితులను సూచిస్తుంటాయి. అయితే, ఎన్నికల సమయంలో మాత్రం 'లడ్కీ బెహన్' వంటి ఉచితాలు ప్రకటిస్తుంటారు. ఢిల్లీ ఎన్నికల్లో గెలిచేందుకు రాజకీయ పార్టీలు మహిళలకు రూ.2,100 లేదా రూ.2,500 చెల్లిస్తామంటూ ఆర్థిక వాగ్దానాలు చేయడం మనం చూశాం" అని ధర్మాసనం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

## రఘురామ చిత్రహింసల కేసు: విజయపాల్ ను ఒంగోలుకు తరలింపు

- మొదటి పేజీ తరువాయి

వరకు విజయ్ పాల్ కు న్యాయస్థానం కస్టడీ విధించింది.
ఈ నేపథ్యంలో, రిమాండ్ ఖైదీగా ఉన్న విజయ్ పాల్ ను పోలీసులు గుంటూరు నుంచి ఒంగోలుకు తరలించారు. ఈ ఉదయం ఆయనను గుంటూరు జైలు నుంచి తీసుకువచ్చిన ప్రకాశం పోలీసులు... గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం ఒంగోలు తీసుకెళ్లారు. ప్రకాశం జిల్లా ఎస్పీ దామోదర్ ఆధ్వర్యంలో పోలీసులు విజయ్ పాల్ ను 24 గంటల పాటు విచారించనున్నారు.

# జర్నలిస్టు వ్యతిరేక విధానాలపై పోరాడాలి

- ఐజేయూ అధ్యక్షుడు కే.శ్రీనివాస్ రెడ్డి పిలుపు!







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న జర్నలిస్టు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించి పోరాడాలని ఐజేయూ జాతీయ అధ్యక్షుడు , తెలంగాణా మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాసరెడ్డి పిలుపు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ అధ్యక్షుడిగా ఐవి సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా విజయవాడ గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లోని అంబటి ఆంజనేయులు వేదికపై బుధవారం జరిగిన కార్యక్రమంలో కే. శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టు చట్టాన్ని రద్దు చేయడంతో జర్నలిస్టులకున్న కొద్దిపాటి వేతన భద్రత కూడా లేకుండా పోయిందని, గత పదిహేనేళ్లుగా కొత్త వేజ్ బోర్డును నియమించకపోవడంతో పాత వేతనాలే అమల్లో ఉన్నాయని ఆయన అన్నారు. సెంట్రల్ ప్రెస్ అక్రెడిటేషన్ కమిటీని రద్దు చేశారని, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్వయం ప్రతిపత్తిని నీరుకార్చారని, శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. హైదరాబాద్ లో జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి ప్రభుత్వం కేటాయించిన భూమి విషయంలో సుప్రీంకోర్టు వ్యతిరేక తీర్పు చెప్పడం విచారకరమని, న్యాయవ్యవస్థలో కూడా జర్నలిస్టులపై ప్రతికూల భావనలు వ్యక్తం కావడం బాధాకరమని అన్నారు. జర్నలిస్టుల భద్రతకు ప్రజలు రక్షణ కల్పించాలి తప్ప ప్రభుత్వాల నుండి ఆశించవద్దని శ్రీనివాసరెడ్డి హితవు చెప్పారు. వర్కింగ్ జర్నలిస్టుల హక్కులను కాపాడుకోవడానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పదివేలమంది సభ్యులున్న ఏపీయూడబ్ల్యూజే ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగడం హర్షణీయమని అన్నారు. ఐవీ సుబ్బారావును రెండోసారి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడంపై శుభాభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ వృత్తి గౌరవం పెంచుకునే విధంగా పనిచేయాలని కోరారు.రెండు తెలుగు రాష్ట్రాలలో రెండు ప్రెస్ అకాడమీలు ఏర్పడటానికి గతంలో యూనియన్ చేసిన కృషి కారణమని అన్నారు. నేడు జర్నలిజంలో వస్తున్న మార్పులను అర్థం చేసుకోవాలన్నారు. యాజమాన్యాల ధోరణులవల్ల మీడియా విశ్వసనీయత దెబ్బ తిన్నదని అన్నారు. సోషల్ మీడియా లేకపోతే ప్రజలకు అర్ధ సత్యాలు, అవాస్తవాలు మాత్రమే చేరి ఉండేవన్నారు. రానున్న రోజుల్లో సోషల్ మీడియా మరింత బలోపేతం అవుతుందని, అయితే అందులో తప్పు చేసేవారి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ లో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగా వ్యవహరించదని భావిస్తున్నామని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఏ.పి.యు.డబ్ల్యు.జే. రాష్ట్ర అధ్యక్షునిగా ఐ.వి.సుబ్బారావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తొలుత ఎన్నికల అధికారి డి.సోమసుందర్ ప్రకటించారు. ఆమేరకు ఎన్నికల ధృవీకరణ పత్రాన్ని ఐవి సుబ్బారావుకు అందజేశారు. అధ్యక్షులుగా ఎన్నికైన ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ తాను రెండోసారి ఎన్నికయ్యేందుకు మద్దతు తెలిపిన జర్నలిస్టులకు , ఐజేయు, ఏపీయూడబ్ల్యూజే నాయకులకు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో క్లిష్ట సమయంలో చాలామంది వృత్తిపై గౌరవంతో పనిచేశారని , గత పది సంవత్సరాల నుండి జర్నలిస్టులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవడం జరిగిందని చెప్పారు. యూనియన్ కృషితో జర్నలిస్టులకు హెల్త్ కార్డులు సాధించుకోవడం జరిగిందని చెప్పారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్తులో యూనియన్ పోరాడుతుందని చెప్పారు. ఈ సమయంలో యూనియన్ నేత అంబటి ఆంజనేయులు లేకపోవడం చాలా దురదృష్టకరమని చెప్పారు. ఏపీయూడబ్ల్యూజే ప్రధానకార్యదర్శి చందు జనార్ధన్ మాట్లాడుతూ యూనియన్ సాధించిన విజయాలను వివరించారు. ఐజేయు జాతీయ కార్యదర్శి డి సోమసుందర్ మాట్లాడుతూ 67 ఏళ్లుగా యూనియన్ కొనసాగుతుందంటే సమిష్టిగా పనిచేయడం వల్లే సాధ్యం అయ్యిందన్నారు. ఐజేయు కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేష్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షునిగా రెండోసారి ఎన్నికైన ఐవీ సుబ్బారావు అలంకారప్రాయంగా పనిచేసే వ్యక్తి కాదని చెప్పారు. నిత్యం సమస్యలపై పోరాడే సమర్థత గల వ్యక్తని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి మాట్లాడుతూ 2019 వరకు జర్నలిస్టులకు అనేక సంక్షేమ పథకాలు అందాయని గత వైసిపి పరిపాలనలో అన్ని నిలుపుదల చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐజేయు కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు కూన అజయ్ బాబు, కౌన్సిల్ సభ్యులు షేక్ బాబు, దారం వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే. జయరాజు, రాష్ట్ర యూనియన్ నాయకులు ఎ .జయప్రకాష్ , కే. మాణిక్యరావు, రామసుబ్బారెడ్డి , సామ్నా ప్రధానకార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ , ప్రెస్ క్లబ్ కార్యదర్శి డి నాగరాజు, ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయభాస్కర్, పాల్గొన్నారు. అధ్యక్ష ఎన్నిక ప్రకటన కార్యక్రమానికి 26 జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు, జిల్లా శాఖల నాయకులు తరలివచ్చారు.

పెన్ పవర్ ప్రకాశం

## పాలిటెక్ ఫెస్ట్‌లో

# ప్రకాశం విద్యార్థుల ప్రతిభ




**కందుకూరు పెన్ పవర్, జనవరి 8:**

ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ ఈసీఈ డిప్లొమా విద్యార్థులు నేచురల్ అండ్ మల్టీపర్పస్ సస్టైనబుల్ కోల్డ్ స్టోరేజ్ అనే ప్రాజెక్టుతో రాష్ట్రస్థాయి ఏపీ పాలిటెక్ ఫెస్ట్ 2024-25లో తమ ప్రతిభను ప్రదర్శించారు. డా. ఎం. లక్ష్మణ్ రావు, అసిస్టెంట్ ప్రొఫెసర్ బి. సంపత్ కుమార్ మార్గదర్శకత్వంలో రూపొందించిన ఈ ప్రాజెక్ట్ విశేష ప్రశంసలను అందుకుంది. కాలేజ్ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య విద్యార్థులు, మార్గదర్శకుల కృషిని ప్రశంసిస్తూ, ఈ ప్రాజెక్ట్‌కు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రశంసలు లభించడం గర్వకారణమని పేర్కొన్నారు. కళాశాల టెక్నికల్ డైరెక్టర్ డా. విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థుల్లో సృజనాత్మకత మరియు ఆవిష్కరణను పెంపొందించేందుకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉండి, విద్యా రంగంలో ఉత్తమ ప్రమాణాలను నెలకొల్పుతుంది అని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో రెండో స్థానం సాధించి, రాష్ట్రస్థాయిలో విశేష ప్రతిభ చూపిన విద్యార్థుల ఈ విజయాన్ని కళాశాల గర్వంగా భావిస్తున్నట్లుగా ప్రిన్సిపల్ వి.హరిబాబు పేర్కొన్నారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్‌లో ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్లొమా ప్రిన్సిపాల్ వి. హరిబాబు, ఆర్అండ్‌డి డీన్ డా. ఎం. లక్ష్మణ్ రావు, మెకానికల్ విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ సంపత్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.










## ప్రకృతి కాంత అందచందాలకు

# నల్లమల ఆలవాలం!!!





**గిద్దలూరు, పెన్ పవర్, జనవరి 8**

ప్రకాశం,నంద్యాల జిల్లా ల పరిధిలో విస్తరించిన నల్లమల అటవీ ప్రాంతం ఓ వైపు ఆధ్యాత్మిక శోభను ఇచ్చే క్షేత్రాలతో మరోవైపు ప్రకృతి కాంత సహజ సోయగాలను ప్రదర్శిస్తూ చూపరులను వంపు సొంపు వయ్యారాల ముచ్చటగొలుపు మలువులతో కూడిన రహదారి వంపులు తిరిగిన సుందర దృశ్యాలు ఫోటో గ్రాఫర్లకు ఇట్టే నచ్చి క్లిక్ మనిపిస్తాయి. బ్రిటీష్ కాలం నాటి దొరబావి వంతెన అవశేషం ఇప్పటికీ విశేషంగానే కనిపిస్తోంది.నల్లమల సోయాగాలను తనివితీరా చూస్తూ రైలు ప్రయాణం సాగుతుండగా అనూహ్యంగా గుహలోకి తీసుకెళ్లి పట్టపగలే చీకటి ఆవహించి కాసేపు శరీరాన్ని పులకరింపచేస్తుంది బొగద రైల్వే టన్నెల్. ప్రకృతి కాంత సిగలో పాపిట వలె చక్కని రైల్వే ట్రాక్ నల్లమల సొంతం. అందుకే నల్లమల సొగసులు చూడతరమా అంటారు ప్రకృతి ప్రేమికులు. బందరు నుంచి గోవా వరకు అప్పటి బ్రిటీష్ దొరలు నిర్మించిన దొరభావి వంతెన ( ఉయ్యాల వంతెన) చారిత్రిక ఆధారంగా ఉంచి ప్రర్యాటకంగా అభివృద్ధి చేస్తామని చెప్పిన నాటి పాలకులు ఆ వంతెనను పాత ఇనుము సమానుక్రింద అమ్మి వాటి అవశేషాలు ( వంతెన దిమ్మెలను) అట్లే ఉంచటం ప్రకృతి ప్రేమికులు జీర్ణించుకోలేక పోతున్నారు. అటు రైల్వే లైపై ప్రయాణికులకు, ఇటు రోడ్డు మార్గంలో ప్రయాణించే ప్రయాణికుల అనుభూతులు చెప్పావీలుకాదు. నల్లమల అటవీ కాంత ఒడిలోకి సమీపించగానే కనిపించే పచ్చదనాన్ని పరిచినట్లుగా కనిపించే పచ్చని చెట్లు,పరిమళించే చెట్లపూల పరిమళం , పక్షుల కీలకీలరావాలు కోతుల, కొండముచ్చుల కిచ కిచలు అడవిక కోళ్ల కొక్కరకొలు, అప్పుడప్పుడు దుపులు, జింకలు కదలికలు ఆనందభరితమైన ప్రయాణం , హృదయానందం కలిగిస్తుంది.







## పోలీస్ శాఖకు డ్రోన్ బహుకరణ




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**

ప్రకాశం జిల్లా పరిధిలో లా అండ్ ఆర్డర్ కాపాడుట, నేరాలు అండ్ ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ, ఇతర పోలీసింగ్ అవసరాల కొరకు టంగుటూరు మండలం, ఆలకూరపాడు గ్రామానికి చెందిన అనుమెలు రవిచంద్ర (ఎన్ఆర్ఐ) అనే వ్యక్తి బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ కి అత్యాధునిక సాంకేతికత కూడిన ఒక డ్రోన్ డిజెఐ ఎయిర్ 3 ఎస్ కెమెరాను అందజేశారు. ప్రకాశం జిల్లా పోలీస్ శాఖకు సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో ఒక ఎన్ఆర్ఐ వ్యక్తి తన స్వదేశానికి సేవ చేసే ఉద్దేశంతో పోలీస్ శాఖకు ఒక డ్రోన్ ను బహుకరించ దం అభినందనీయమని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పోలీస్ శాఖ తరుపున వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగ పరుచుకోవాలి

### మండల వ్యవసాయాధికారి జైనులాబ్దిన్





**పొదిలి, పెన్ పవర్ జనవరి 8**

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగ పరచుకోవాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్ కోరారు బుధవారం నాడు మండలంలోని కుంచేపల్లి, దాసళ్ళపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వ్యవసాయాధికారి జైనులాబ్దిన్ ఆయా గ్రామాల్లోని రైతులతో సమావేశం జరిపి ప్రభుత్వ సంక్షేమ పథకాలతో పాటు పలు విషయాలను వివరించారు అలాగే ఆయా గ్రామాల్లోని రైతులు సాగుచేసిన పంటలను పరిశీలించి, పంటలను కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలను రైతులకు వివరించారు రైతులు వ్యవసాయకంగా ఎటువంటి సమస్యలు ఎదురైనా, వాటిని తమ దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని, అవసరమైన సలహాలు సూచనలు పొందాలని వ్యవసాయ అధికారి జైను లాబ్దిన్ సూచించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బందితోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి యువజనోత్సవాలకు ఎంపికైన సైన్స్ ప్రాజెక్ట్




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**

జనవరి 11, 12 తేదీలలో ఢిల్లీ లోని భారత మండపం లో జరిగే జాతీయ స్థాయి యువజనోత్సవాలలో పాల్గొనుటకు రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ, విజయవాడ వారి ఆధ్వర్యంలో జనవరి 4, 5 తేదీలలో పరోక్ష విధానంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలలో ప్రకాశం జిల్లాకు సంబంధించిన సైన్స్ ప్రాజెక్ట్, డిక్లమేషన్ నందు ప్రధమ స్థానంలో ఎంపిక కావడం జరిగింది. ఏకెవికే జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న ఎన్. రవి శ్రీ శంకర్, ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులు వారి యొక్క అధ్యాపక బృందం సహాయంతో ఏటువంటి అంతర్జాలంతో సంబంధం లేకుండా కేవలం కాంతి ద్వారా డాటా ట్రాన్స్ వర్ చేయడం అనే అంశం మీద సరికొత్త ఆవిష్కరణతో ఎంతో ఉత్సాహంగా వారియొక్క మేధస్సును ఉపయోగించి ఈ యొక్క ప్రాజెక్ట్ ను తయారుచేశారు. అంతేకాకుండా ఐఐఐటి విద్యార్థి అయిన డి. వంశీ తన ఉపన్యాసంతో జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో గెలుపొంది జాతీయ యువజనోత్సవాలలో పాల్గొనుటకు బయల్దేరుచున్న విజేతలకు స్టెప్ పి.శ్రీమన్నారాయణ, ముఖ్యకార్యనిర్వాహనాధికారి పి.శ్రీమన్నారాయణ, ఏకెవికే డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వేంకటేశ్వర రెడ్డి, ఏకెవికే జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ అనిల్ రెడ్డి అభినందనలు తెలియజేశారు.

# మత్తుపై యుద్ధం ప్రత్యేక గీతం ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**

గంజాయి, మాదక ద్రవ్యాల నియంత్రణలో పోలీసు యంత్రాంగంతో పాటు ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ అన్నారు. ప్రజా గాయకుడు నూక తోటి శరత్ బాబు డ్రగ్స్ పై రూపొందించిన ప్రత్యేక గీతాన్ని బుధవారం ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జిల్లా ఎస్పీ ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాలకు యువత అలవాటు పడడం దురదృష్టకరమని, ఒక్కసారి డ్రగ్స్ సేవించడం మొదలు పెడితే వాటి నుండి బయటపడడం అంత సులువు కాదని, డ్రగ్స్ వాడకం మెదడుపై, మానసిక ఆరోగ్యం, అంతర్గత అవయవాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, కొందరు మాదక ద్రవ్యాలకు బానిసలై దొంగతనాలు, చైన్ స్నాచింగ్ వంటి దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత చెడు అలవాట్లకు, మాదక ద్రవ్యలకు దూరంగా ఉండాలని, ఎప్పుడు మంచి వాతావారణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని జీవిత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఒకసారి డ్రగ్ కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదు అయితే భవిష్యత్తులో ఉద్యోగాలు పొందలేరన్నారు. మాదక ద్రవ్యాలు వాడుట చట్ట రీత్యా నేరమని, ఎవరైనా సేవించినా, విక్రయించిన, రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ నియంత్రణలో భాగంగా పోలీసు శాఖకు తో పాటు కళాకారులు పాటల ద్వారా సమాజాన్ని చైతన్య పరచాలని పేర్కొన్నారు. పరస్పర సహకారంతో మాదకద్రవ్య రహిత జిల్లాగా ప్రకాశం జిల్లాను మార్చవచ్చని పేర్కొన్నారు. గాయకుడు నూకతోటి శరత్ బాబు రూపొందించిన మత్తుపై యుద్ధం గీతాన్ని తమ సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేస్తామన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా చక్కగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఫేక్ ఎస్ఎంఎస్ లు, ఓటీపీ మోసాలు, బ్యాంకు నుండి అని ఫోన్లు, వాట్సప్ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, మీ కేవైసీ పెండింగ్ అని జరిగే మోసాలు, డిజిటల్ అరెస్ట్ అనగా పోలీస్, సిబిఐ, ఫెడెక్స్ కొరియర్ పేరుతో వచ్చే సైబర్ నేరాల ఫోను కాల్స్ ను నమ్మవద్దని, అటువంటి కాల్స్ కు ఎవ్వరూ స్పందించవద్దన్నారు. ఈ తరహా కాల్స్ వచ్చినపుడు నంబర్లును నోట్ చేసుకొని, 1930కు లేదా సైబర్ క్రైం పోర్టల్ లో ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు డిఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు, ఒంగోలు టూ టౌన్ సీఐ యం. శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఒంగోలు సిటిజన్ ఫోరం అధ్యక్షులు కొల్లా మధు, దుగ్గినేని వెంకట్రావు, ఏపీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు గొట్టిపాటి నాగేశ్వరరావు, ఏ జె సొల్యూషన్ ప్రియా, పేస్ ఎన్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆరేళ్లలోపు పిల్లలందరికీ ఆధార్ కార్డు

## - కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**

ఆరేళ్లలోపు పిల్లలందరికీ ఆధార్ కార్డుఆరేళ్లలోపు పిల్లలందరికీ ఆధార్ కార్డు మంజూరు చేసేలా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. బుధవారం ఒంగోలులోని ఇస్లాంపేటలో ఏర్పాటు చేసిన బాల ఆధార్ నమోదు శిబిరాన్ని ఆమె సందర్శించారు. ఆధార్ కార్డు కోసం పిల్లల వివరాలను నమోదు చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ బర్త్ సర్టిఫికెట్ ఉన్న పిల్లలందరికీ తక్షణమే ఆధార్ కార్డు కోసం వివరాలు నమోదు చేస్తున్నామన్నారు. బర్త్ సర్టిఫికెట్ లేని వారికి తొలుత బర్త్ సర్టిఫికెట్ అధికారులు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాలల ఆధార్ నమోదు కోసం ప్రతి మండలంలోనూ ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సి.ఈ.ఓ. చిరంజీవి, ఐ.సి.డి.ఎస్. పి.డి. బి.హేనా సుజన్, సి.డి.పి.ఓ.లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## క్విస్ ఈసీఈ హెచ్ వోడీకి ఏఐసీటీఈ పీజీ సర్టిఫికేట్

## బ్లాక్ చెయిన్ అండ్ డేటా సైన్స్ అంశంలో పీజీ సర్టిఫికేషన్





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ హెచ్ వోడీ డాక్టర్ సీహెచ్ హిమబిందు ఐఐటీ పాట్నా నుంచి ఏఐసీటీఈ క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ పీజీ పట్టా పొందారు. ఇంజనీరింగ్ కోర్ బ్రాంచ్ లకి చెందిన ఫ్యాకల్టీ తమ నైపుణ్యాలు, సామర్థ్యాన్ని పెంపొందించుకునే విధంగా క్వాలిటీ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రామ్ ని ప్రవేశపెట్టింది ఏఐసీటీఈ . దాంట్లో భాగంగానే దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీ, ట్రిపులైటీ, ఐఐఎస్ సీ బెంగళూరు క్యాంపస్ లలో ఆరు నెలల ప్రత్యేక సర్టిఫికేషన్ కోర్సులను ప్రారంభించింది. అర్హులైన కొంతమందికి ఏఐసీటీసీనే స్వయంగా ఫండింగ్ ఇచ్చి కోర్సు చేయిస్తుంది. దాంట్లో భాగంగానే డాక్టర్ హిమబిందు ఐఐటీ పాట్నలో బ్లాక్ చెయిన్, డేటా సైన్స్ లో పీజీ సర్టిఫికేషన్ కోర్సు పూర్తి చేశారు. సర్టిఫికేషన్ కోర్సును పూర్తి చేసిన వారిని ఏఐసీటీఈ వారు అభినందనించనున్నారు. ఈ నెల 31 (జనవరి) న ఢిల్లీలోని ఏఐసీటీసీ హెడ్ క్వార్టర్స్ లో సన్మానం చేయనున్నారు. ఆ కార్యక్రమానికి డాక్టర్ హిమ బిందుకి కూడా ఆహ్వానం లభించింది. ఈ విషయమై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. సర్టిఫికేషన్ కోర్సు పూర్తి చేసినందుకు గాను హిమబిందుని క్విస్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ ఎన్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు అభినందించారు.

# ఆప్కో చేనేత వస్త్రములపై 30% ప్రత్యేక తగ్గింపు

**రిపోర్టర్ ఒంగోలు సిటీ, పెన్ పవర్ జనవరి 08**

సంక్రాంతి పండుగ సందర్భరంగా అన్ని రకముల చేనేత వస్త్రములపై 30% ప్రత్యేక తగ్గింపు ఇవ్వడం జరుగుచున్నదని మండల వాణిజ్య అధికారి డి.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. చేనేత కార్మికులకు నిరంతరం ఉపాధి కల్పించుట కొరకు అధిక విక్రయాలు జరుపుట కొరకు పై తగ్గింపును ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. మాధవరం వెంకటగిరి, ఉప్పాడ, బందరు, రాజమండ్రి మంగళగిరి చేనేత చీరలు, టెడ్డీస్ట్స్, లుంగిస్, టవల్స్ రెడీమేడ్ వస్త్రములు అందుబాటులో ఉంటాయని, అన్ని ఆప్కో విక్రయశాలలతో పాటూ " ఆప్కో హ్యాండ్లూమ్స్.కామ్ అమెజాన్, ఫ్లిఫ్కార్ట్ వంటి ఆన్లైన్ సంస్థలలో కొనుగోలు చేసి చేనేత పరిశ్రమకు చేయూతను అందించాలని వారు కోరారు.

## అగ్ని వీర్ వాయు ఉద్యోగాలకు ధరఖాస్తు

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**

భారత రక్షణ శాఖ త్రివిధ దళాల రిక్రూట్మెంట్ లో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుడుతూ ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన అగ్నిపథ్ పథకం లో భాగంగా బారత వాయుసేనలో అగ్నివీర్ వాయు ఉద్యోగ నియమాకాలకు అర్హులైన యువ పురుషులు, స్త్రీల నుండి ఆన్ లైన్ ద్వారా చరఖాస్తులు ఆహ్వానిస్తోందని స్టెప్ యువజన సర్వీసులు, క్రీడలు శాఖ ముఖ్య కార్యనిర్వాహణాధికారి పి. శ్రీమన్నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఎంపీసీ, డిప్లొమా మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్, కంప్యూటర్ సైన్స్, ఇన్స్ట్రుమెంటేషన్ టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ స్పెషలైజేషన్ తో మూడేళ్ల డిప్లొమా పూర్తి చేసుకున్నవారు, సైన్స్ కాకుండా ఇతర విభాగాల ఉద్యోగాలకు ఇంటర్ మీడియట్ ఉత్తీర్ణులై 50% మార్కులు కలిగి ఉండాలన్నారు. జనవరి 01, 2005 నుండి జూలై 01, 2008కి మధ్య జన్మించి ఉండాలి, శారీరక దారుఢ్యం పురుషులు కనీసి ఎత్తు 152 సెంటిమీటర్లు, స్త్రీలు 150 సెంటిమీటర్లు తగిన బరువు, గాలి పీల్చినప్పుడు దాతి 5 సెంటీమీటర్లు వ్యాకోచం చెందాలి. జిల్లా లోని ఆసక్తి గల యువతి యువకులు జనవరి 27-2025 తేదీ లోపు https://agalaattivavu.cdec.in వెబ్ సైట్ నందు నోటిఫికేషన్ వివరాలు కనుగొని దరఖాస్తు నమోదు చేసుకొనవలెను. భారత వైమానిక దళంలో అగ్నివీర్ గా ఎంపిక కావడం యువతకు ఎంతో గర్వకారణంగా ఉంటుందన్నారు.

## పెన్షనర్ల సంక్షేమానికి గట్టి కృషి



**పొదిలి, పెన్ పవర్ జనవరి 8**

పెన్షనర్ల సంక్షేమానికి తమ సంఘం గట్టి కృషి చేస్తుందని పొదిలి పెన్షనర్ల సంఘం నాయకులు చెప్పారు బుధవారం నాడు పొదిలిలో అనారోగ్యంతో బాధపడుతున్న విశ్రాంత ఉద్యోగులకు సహాయ పడాలనే ఉద్దేశంతో వారి ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షనర్ల సంఘం నాయకులు లైవ్ సర్టిఫికెట్ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు అందులో భాగంగా అనారోగ్యంతో బాధపడుతున్న విశ్రాంత డిప్యూటీ తహసిల్దార్ ఈ బి ప్రభాకర్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించడంతోపాటు సెల్ ఫోన్ ద్వారా లైవ్ సర్టిఫికెట్ నమోదు చేశారు ఇప్పటివరకు ఇదేవిధంగా తాము 30 మందికి లైవ్ సర్టిఫికెట్ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేశామని పెన్షన్ల సంఘం నాయకులు ఏ బాదుల్లా, షేక్ మ దార్ వలి, సిహెచ్ సుబ్బారావు, కేజీ మోహన్ రావు తదితరులు చెప్పారు.

# కోతుల పట్టి వేత

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 8**

గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో విచ్చలవిడిగా తిరుగుచూ పట్టణ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న కోతులను గత రెండు రోజులనుండి పట్టుకున్నారు. ఇప్పటివరకు దాదాపుగా 42కోతులను పట్టుకున్నారు. ఇప్పటి వరకు పట్టిన కోతులను నల్లమల్ల అటవీ ప్రాంతానికి తరలించుటకు చర్యలు చేపట్టారు.



# కోనపల్లి సింగసాని పల్లెలో పొలం పిలుస్తుంది

## వ్యవసాయసహాయ సంచాలకులు బాలాజీ నాయక్





**బేస్తవారిపేట, పెన్ పవర్, జనవరి 8**

మండలంలోని కోనపల్లి గ్రామం మరియు సింగసానిపల్లి గ్రామాలలో మండల వ్యవసాయాధికారిణి జక్కం మెర్సీ గారి ఆధ్వర్యం లో పొలం పిలుస్తోంది కార్యక్రమము బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ హాజరవటం జరిగింది. గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ రైతులతో మాట్లాడుతూ రాగి పైరలో బ్లాస్టును గమనించడం జరిగిందని ఈ తెగులు నివారణకు ఐసో ప్రోథ్రిలన్ 400 ఎంఎల్ ఒక ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకుని నివారించవచ్చునని తెలియజేసినారు. అలాగే కోనపల్లి గ్రామాన్ని ఎఫ్ ఎన్ ఎస్ క్లస్టర్ రాగి పంట కొరకు ఎంపిక చేయడం జరిగిందని తెలియజేసినారు. ఈ క్లస్టర్ లోనీ రైతులకు 50% రాయితీపై పురుగు మందులు సరఫరా చేస్తారని తెలియజేయడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి జక్కం మెర్సీ మాట్లాడుతూ మొక్కజొన్న లో కత్తెర పురుగును గమనించడం జరిగినది కత్తెర పురుగు నివారణకు వేప నూనె 1500 పి పి యం 5యంయల్/ 1లీటరు నీటితో పాటు గా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు లీటరు నీటికి లేదా క్లోరాంట్రినిప్రోల్ 0.4 యం యల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి అని తెలియజేశారు. ఉద్యాన శాఖ అధికారి శ్వేత మాట్లాడుతూ రసం పీల్చు పురుగులకు ఫిప్రోనిల్ గుళికలు ఎకరానికి 8 కేజీల చొప్పున వేసుకోవాలి అని మరియు రసం పీల్చు పురుగులకు పసుపు జిగురు అట్టలు ఎకరానికి 15 మరియు నీలం రంగు జిగురు అట్టలు ఎకరానికి 15 చొప్పున పొలం లో నాటుకోవాలి అని తెలియపరచటం జరిగినది. వేప నూనే 1ఎం ఎల్ లేదా ఆజాడిరక్టిన్ 1500 పిపి యం/3000 పిపీయం 2యం యల్/లీటర్ నీటికి చొప్పున ఇతర మందులతో కలిపి పిచికారి చేయాలి. వీటితోపాటుగా0.50జి సర్ఫ్ గాని, జిగురు మందులను గాని కలిపి పిచికారి చేయాలి. సిఫార్సు చేసిన పురుగుమందులు పిప్రో నిల్ 8%గివీ% ట 40జి/ఎకరానికి లేదా ఫ్లక్స మెటామైడ్: 160 యం ఎల్/ఎకరాకు, పిప్రో నిల్ 40%ఇమిడా క్లోప్రిడ్ 40% 40యం ఎల్ . ఎకరానికి లేదా సయా%ళి%ట్రి నిలిప్రోల్ 10%ట 240యం ఎల్/ఎకరానికి లేదా స్పైరో టెట్రామాట్ 150% ఓడి 160 యం ఎల్/ఎకరానికి లేదా బ్రోఫిన లైట్: 34యం ఎల్/ఎకరాకు లేదా స్పైనేటో రామ్ 11.71 ఏస్ సీ ట 200యం యల్/ఎకరానికి పై పురుగుమందులను ఉధృతిని బట్టి మార్చి మార్చి పిచికారి చేయాలి. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ ఎస్ డి బేబీ మరియు కోనపల్లె, సింగసానిపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కందుల కొనుగోలుకి రిజిస్ట్రేషన్ చేయించుకోండి





**దొనకొండ జనవరి 08 పెన్ పవర్**

మండలంలోని రైతు సోదరులు కందులు అమ్ముకోవడానికి రైతు సేవా కేంద్రం లో పేర్లు నమోదు చేయించు కోవాలని మండల వ్యవసాయాధికారి ఎన్ లక్ష్మి నారాయణ విజ్ఞప్తి చేశారు. పొలం పిలుస్తోంది కార్యక్రమం లో భాగంగా ఈ రోజు వద్దిపాడు రైతుసేవా కేంద్రం లో ఏర్పాటు చేసిన సమావేశం లో రైతులు రాబోయే కాలం లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవాడానికి గతంలో ఈ పంట నమోదు చేసుకున్న రైతులు ఆధార్ కార్డు తీస్కొని వెళ్లి వ్యవసాయ సహాయకులని సంప్రదించాలని కోరారు. ఈ ఖరీఫ్ సీజన్లో 2391 మంది రైతులు 5515 ఎకరాల్లో కంది పంటని సాగు చేశారని తెలిపారు. ఈ సంవత్సరం కురిసిన వర్షాల వలన కంది పంట బాగా ఆరోగ్యంగా పెరిగిందని, 3-5 క్వింటాల్ల దిగుబడి రావొచ్చని తెలిపారు. పేర్లు నమోదు చేసుకోక పోతే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవడానికి వీలు కాదని తెలిపారు. అనంతరం సంగాపురం, వెస్ట్ కంబం పాడు మరియు ఆరవెల్లి పాడు గ్రామాల్లో రబీ లో సాగు చేసిన కంది, పోగాకు పంటలని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో రెండు గ్రామాల రైతులు, పంచాయతీ సెక్రటరీ అచ్యుత రావు, గ్రామ రెవిన్యూ అధికారి హుస్సేన్,వ్యవసాయ విస్తరణ అధికారి జి. యోగేశ్వరా రావు,గ్రామ వ్యవసాయ సహాయకులు రమేష్, ధన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**బేస్తవారిపేట, పెన్ పవర్ జనవరి 8**

ఈ నెల 10వ తేదీన భారత కమ్యూనిస్ట్ పార్టీ, భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని గిద్దలూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి కె రమణ, సహాయ కార్యదర్శి ఊరుమార్పు జోసెఫ్, బేస్తవారిపేట రైతు సంఘం నాయకులు ఢాకాల పుల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు వై. అంకయ్యలు ఓ ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం గ్రామాల్లో ఒకటిన్నర, పట్టణాల్లో ఒక సెంటు చొప్పున ఇండ్ల స్థలాలు కేటాయించడం జరిగిందని, ఆది కూడా నివాస యోగ్యం కాని ప్రాంతాల్లో కేటాయించారని, ఆది కూడా ఇంత వరకు అర్హులకు ఇవ్వలేదని వారు విమర్శించారు. గిద్దలూరు నియోజకవర్గం లోని గిద్దలూరు, రాచర్ల,కొమరోలు,బేస్తవారిపేట, కంభం, అర్ధవీడు మండలాలలో సాగుకు అనుకూలమైన ప్రభుత్వ అటవీ బంజరు భూములు ఉన్నాయని, ఆయా గ్రామాల్లో అసైన్మెంట్ భూములను భూమిలేని పేదలకు పంపిణీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణాలకు రూ. 5 లక్షల కేటాయించాలని, రాజకీయ పార్టీల ప్రతినిధుల అసైన్ కమిటీలు పునరుద్ధరించాలని కోరుతూ చలో కలెక్టర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కావున నియోజకవర్గంలోని ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రమణ కోరారు.

## 8 వ రోజు కొనసాగిన పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**

ఆంధ్రప్రదేశ్ పోలీస్ స్టేట్ లెవెల్ రిక్రూట్మెంట్ బోర్డ్ నియమ నిబంధనలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి పకడ్బంధీగా 8వ రోజు బుధవారం జిల్లా పోలీసు మైదానంలో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహణ క్రమంలో అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాలు పరిశీలన, బయోమెట్రిక్, ఎత్తు %ఇ% ఛాతీ కొలత వంటి ఫిజికల్ మెజర్మెంట్లు, దేహదారుఢ్య పరీక్షలలో భాగంగా 1600 మీటర్లు, 100 మీటర్లు, లాంగ్ జంప్ వంటి అంశాలను ఆధునిక ఆర్ఎఫ్ఐడి కంప్యూటరైజ్డ్ టెక్నాలజీ ద్వారా సాంకేతిక పరిజ్ఞానం పరికరాలతో పకడ్బందీగా జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ పర్యవేక్షణలో నిర్వహించారు. బుధవారం 448 మంది అభ్యర్థులు దేహదారుఢ్య పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 332 మంది అభ్యర్థులు క్వాలిఫైడ్ అయ్యారు. మహిళలు/పురుషులు అప్పీల్ చేయదలచిన అభ్యర్థులు జనవరి 10 న జిల్లా పోలీస్ గ్రౌండ్‌లో తమ అప్పీల్ అందించవచ్చును. దళారులను ఆశ్రయించి మోసపోవద్దని... మెరిట్ ఆధారంగానే ఈ ఉద్యోగాలు వస్తాయని అభ్యర్థులకు జిల్లా ఎస్పీ తెలియజేశారు. ఈ ఈవెంట్స్ లో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె. నాగేశ్వరరావు, ఎస్బి డిఎస్పీ సురేష్ బాబు, దర్శి డిఎస్పీ లక్ష్మి నారాయణ, పిటిసి డిఎస్పీ మాధవ రెడ్డి, పిటిసి డిఎస్పీ లక్ష్మణ్ కుమార్, డీపీఓ ఏఓ రామ్మోహన్ రావు, ఐటి కోర్ సీఐ వి.సూర్యనారాయణ, డీటీసీ సీఐ షేక్.షమీముల్లా, పిటిసి సిఐ శ్రీనివాసరరావు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, షేక్ ఖాసీం, ఎస్సైలు, డీపీఓ సిబ్బంది, మెడికల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలులో మ్యూజిక్ - డాన్స్ కాలేజీ ఏర్పాటుపై కేంద్రాన్ని కోరిన మాగుంట



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**

డిల్లీలో కేంద్ర సంస్కృతిక శాఖ సెక్రెటరీ ని కలసి ఒంగోలులో మ్యూజిక్ డాన్స్ / సంగీతం - నృత్యం కాలేజీని స్థాపించవలసినదిగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కోరారు. ప్రకాశం జిల్లా ముఖ్య పట్టణమైన ఒంగోలు సాంస్కృతికతను, ఆద్యాత్మికతను సూచిస్తుందని, సంస్కృత పదం "ఒంగోలు" నుండి ఒంగోలు ఉద్భవించినదని, ఇంత సాంస్కృతిక ప్రాముక్యత ఉన్నప్పటికీ, ఒంగోలులో సంగీతం - నృత్యం కాలేజీని స్థాపిం వలసిన ఆవస్యకత వున్నదని, కనుక ఒంగోలు దాని చుట్టూవున్న శింగరాయకొండ, అద్దంకి, వేటపాలెం, చీరాల కనిగిరి బాపట్ల చిలకలూరిపేట, వినుకొండ ప్రాంతాల ఆశావహులు, కళాకారులు, విద్యార్థులు, ప్రజల వుపయోగార్థం ఒంగోలులో సంగీతం - నృత్యం కాలేజీని స్థాపించవలసినదిగా లిఖితపూర్వకంగా కోరారు. ఈ కాలేజీ స్థాపనకు అన్ని మౌలిక సదుపాయాలు, ప్రత్యేక శాఖ ఏర్పాటు, సిబ్బంది నియామకం, సెమినార్లు, వర్క్ షాపులు ఏర్పాటు, సోషల్ - మీడియా సమావేశాల ఏర్పాటు తదితర అంశాలు ఉంటాయని, ఈ కాలేజీ స్థాపన వలన శాస్త్రీయ సంగీతం, నృత్యం సంరక్షించడం, అధిక నాణ్యత పెంపుదల, అన్ని కోర్సులు ఏర్పాటు, ప్రచారం చేయడం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రాముఖ్యతను ఇనుమడింపగలదని కనుక ఈ కాలేజీని తప్పక స్థాపించుటకు తగిన చర్యలు తీసుకోనవలసినదిగా కోరారు. దానికి సెక్రెటరీ సానుకూలంగా స్పందించి సంబందిత అధికారులతో సంప్రదించి ఈ కాలేజీ స్థాపనకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## విద్యుత్ చార్జీల పెంపు ఆలోచనలను విరమించుకోవాలి

### - పట్టణ పౌరసంఘాల సమైక్య




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**

విద్యుత్ చార్జీలను పెంచకుండా యధాతధంగా ఉంచుతున్నట్లుగా రిపోర్టులో చూపారు. కాని 2014-2019 వరకు, 2022-2023, 2023-2024 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన ఎఫ్ పి పి సి ఎ చార్జీలు అలాగే కొనసాగుతున్నాయని,విద్యుత్ చార్జీల పెంపు ఆలోచనలను విరమించుకోవాలిని ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌర సంఘాల సమైక్య ప్రకాశం జిల్లా కన్వీనర్ చీకటి శ్రీనివాసరావు కోరారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌర సంఘాల సమైక్య ప్రకాశం జిల్లా కన్వీనర్ చీకటి శ్రీనివాసరావు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణలో ఆన్లైన్ ద్వారా పాల్గొని ప్రజల అభిప్రాయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024-2025 కు సంబంధించిన ఎఫ్ పి పి సి ఎ చార్జీలు కూడా ఉన్నాయని, ఈ చార్జీలు అనేవి వాయిదా వేసిన విద్యుత్ చార్జీల పెంపుదల అన్నది స్పష్టంగా తెలుస్తుందన్నారు. ఎఫ్ పి పి సి ఎ చార్జీలకు ముందస్తుగా ప్రతినెల వసూలు చేస్తున్నారు రు. 0.40లు 2025-2026లో రద్దు చేస్తున్నట్లుగా చెప్పలేదని అన్నారు. 2025-2026 కు సంబంధించి ఆ తర్వాత సంవత్సరంలో ఎఫ్ పి పి సి ఎ చార్జీల వసూళ్ళు ఉంటాయన్నది స్పష్టమైందన్నారు. 2025-2026 సంవత్సరానికి రెవెన్యూ గ్యాప్ రు.5538.26 కోట్లుగా చూపించారని,ఈ మొత్తాన్ని ఎఫ్ పి పి సి ఎ చార్జీల రూపంలో వసూలు చేస్తారని, ఈ గ్యాపు రాష్ట్రప్రభుత్వమే భరించాలని డిమాండు చేశారు. టైమ్ ఆఫ్ డే టారీఫ్ విధానాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. రోజుకు గల 24 గంటలలో 8 గంటలను ఎక్కువ డిమాండు ఉన్న కాలంగా మరో 11 గంటలకు తక్కువ డిమాండ్ గల కాలం మరో ఐదు గంటలకు సాధారణ డిమాండ్ గల కాలంగా వర్గీకరించారని, ఈ వర్గీకరణ వినియోగదారుల నుండి డిమాండ్ కాలాన్నిబట్టి చార్జీలు వసూలు చేయటానికి డిస్కం లు ప్రతిపాదిస్తున్నాయని ఈ ప్రతిపాదనను మేము తిరస్కరిస్తున్నామన్నారు. డిస్కమ్ లు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రతిపాదించాయని,ఆ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. టైమ్ ఆఫ్ డే టారీఫ్ విధానాన్ని అమలు చేయటం, చార్జీల వసూళ్ళలో పారదర్శకత లేకపోవటం, ప్రీ పెయిడ్ విధానాన్ని కలిగి ఉండటం తదితర కారణాల రీత్యా స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థను ప్రైవేటీకరించేటందుకే ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు అని వినియోగదారులకు, విద్యుత్ వ్యవస్థకు కంటకంగా మారే ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు అనుమతించ వద్దని కోరారు. కోరుతున్నాము. గత ప్రభుత్వంలోని పెద్దలకు 1750 కోట్ల రూపాయలు ముడుపులు ఇచ్చి అధిక రేట్లకు 25 సంవత్సరాలు సోలార్ విద్యుత్ సరఫరా చేసే ఒప్పందాలు అక్రమమని అవినీతి మయమని అమెరికా కోర్టులో సాక్షాదారాలతో కేసులు నమోదయ్యాయని అన్నారు. అదాని ఇతర కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు లొంగి వ్యవసాయ పంపు సెట్లకు, నివాస గృహాలకు , చిన్న మధ్య తరగతి వ్యాపార సంస్థలకు, చిన్న పరిశ్రమలకు, వినియోగదారులందరికీ స్మార్ట్ మీటర్లు బిగించడానికి పూనుకోవడం ప్రజా వ్యతిరేకమైన చర్య అన్నారు. పారదర్శకత లేకుండా గోప్యంగా బహిరంగ విచారణ లేకుండా స్మార్ట్ మీటర్లకు అనుమతులు ఇవ్వడం వినియోగదారుల ఆమోదం లేకుండా ఏకపక్షంగా స్మార్ట్ మీటర్లు బిగించడం అన్యాయమన్నారు. అవినీతితో ఒప్పందాలు చేసుకోవటం, అధికధరకు ఒప్పందం చేసుకోవటం, దీర్ఘకాలిక ఒప్పందాలు చేసుకోవటం, ఒప్పందాన్ని ఉల్లంఘించి సెకీ నేటికీ విద్యుత్ సరఫరా చేయకపోవటం ఈ 4 కారణాల రీత్యా 7000 మెగావాట్ల సోలార్ విద్యుత్ కోసం సెకీతో చేసుకున్న ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం రాతపూర్వకంగా జిల్లా అధికారి కి మెమొరండం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దామా శ్రీనివాసులు తంబి శ్రీనివాసులు కొర్నెపాటి శ్రీనివాసరావు కె విశ్వసిన్, రిటైర్డ్ ఆర్డీవో వి శ్రీధర్ రావు, రిటైర్డ్ ఎస్ ఇ ఇరిగేషన్ బండి సత్యనారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్ రిజిస్ట్రీ ద్వారా ప్రత్యేక ఐ.డి నెంబర్




**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 8**

గిద్దలూరు మండలం లో కొమ్మునూరు , తాళ్లపల్లి గ్రామాల్లో లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కేంద్ర ప్రభుత్వము తీసుకొచ్చిన "ఫార్మర్ రిజిస్ట్రీ " కార్యక్రమాన్ని గురించి రైతులకు వివరించి,దీని ద్వారా ప్రతి రైతుకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను (ఐడి నంబర్ ) కేటాయించటం జరుగుతుందని తెలిపారు. గ్రామ వ్యవసాయ, ఉద్యాన ,పట్టుపరిశ్రమ సహాయకులు ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్సైట్లో రైతుల వివరాలు నమోదు చేస్తారని. రైతు రిజిస్ట్రీ పోర్టల్ లో నమోదు చేసిన తర్వాత రైతుకు ప్రత్యేక సంఖ్యను కేటాయిస్తారు. అన్ని రైతు సేవా కేంద్రాల్లో వెసలు బాటను కల్పించనున్నారన్నారు. భూమి గల రైతు, కౌలు రైతు, వ్యవసాయ కూలీ, వ్యవసాయ ఆధారిత వృత్తులపై జీవించే వారు అర్హులనితెలిపారు. నమోదు చేసేందుకు రైతు ఆధార్ సంఖ్య, పట్టాదారు పాసుబుక్, చరవాణి నంబర్ తీసుకురావాలన్నారు. దీనివల్ల ప్రయోజనాలు వివరిస్తూ అర్హులైన రైతులను గుర్తించటం, ప్రభుత్వం నుంచి వచ్చే వివిధ రకాల రాయితీలు, భూ ఆధారిత చెల్లింపులు అయినటువంటి పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పంటల బీమా,పంట నష్టపరిహారం, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీ ద్వారా వ్యవసాయ పనిముట్లు అందించుట మొదలైనవి ఫార్మర్ రిజిస్ట్రీ నెంబర్ ఉన్నవారికి అందించడం జరుగుతుందన్నారు. గ్రామ సభ అనంతరం గ్రామంలోని కంది, శనగ పంట పొలాలను పరిశీలించి వాటిలలో వచ్చే చీడపీడలను , వాటి నివారణ చర్యలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు నబి యునస్, మస్తాన్ వలి , రైతులు పాల్గొన్నారు.

## గిద్దలూరు అసెంబ్లీ నియోజకవర్గ తాజా ఓటర్ల 2,39,725 స్త్రీలే అధికం

**గిద్దలూరు,పెన్ పవర్ జనవరి 8**

ఓటర్ల రివిజన్,కొత్త ఓటర్ల నమోదు- 2024 ప్రక్రియ అనంతరం గిద్దలూరు నియోజకవర్గ ఓటర్ల సంఖ్య 2,39,725కు చేరుకుంది. ఓటర్ల తుది జాబితాను అధికారులు ప్రకటించారు. ఆ వివరాల ప్రకారం నియోజకవర్గ ఓటర్లలో స్త్రీలు 1,20,208 కాగా పురుషులు 1,19,435 మంది ఉన్నారు. మరో 22 మంది ట్రాన్స్ జెండర్ ఓటర్లు ఉన్నారు. అర్ధవీడు మండలం పరిధి మొత్తం ఓటర్లు 28341,కంభం 38,185, బేస్తవారపేట 41,149 రాచర్ల 28,585, గిద్దలూరు రూరల్ 39,657,గిద్దలూరు అర్బన్ 30,392,కొమరోలు మండల పరిధి మొత్తం ఓటర్లు 33,416 మందిగా ప్రకటించారు.



## బేస్తవారిపేటలో పెన్షన్ల తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారులు





**బేస్తవారిపేట,పెన్ పవర్ జనవరి 8**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫేక్ పెన్షన్ల తనిఖీలలో భాగంగా బెస్తవారిపేట మండలం లోని 19 గ్రామ పంచాయతీలలో 15 వేల రూపాయలుపెన్షన్లు జిల్లావైద్య ఆరోగ్యశాఖ ద్వారా అందుకుంటున్న వికలాంగులు 46 మంది ఉన్నట్లు గుర్తించిన మండల, మరియు జిల్లా వైద్యాధికారులు అధికారులు తనిఖీలు నిర్వహించారు. మంగళ, బుధవారాలలో 46 మంది పింఛనర్లను తనిఖీలు చేసి పరీక్షలు నిర్వహించగా ఒక లబ్ధిదారుడు అందుబాటు లేనట్టు అధికారులు తెలిపారు.బేస్తవారిపేట మండలంలో రెండో రోజు స్పెషలిస్ట్ డాక్టర్లు సీతారాం రెడ్డి, అశోక్ కుమార్, బేస్తవారిపేట పిహెచ్ సి డాక్టర్ పృధ్వీరాజ్,బేస్తవారిపేట ఎంపీడీవో ఏవి రంగనాయకులు,బెస్తవారిపేట వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు ఉదయ్ కుమార్, సుధాకర్ పాల్గొన్నారు. పెన్షన్ దారుల క్షుణ్ణంగా పరిశీలించిన జాబితాను జిల్లా ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తనిఖీల్లో పాల్గొన్న అధికారులు తెలిపారు.

## ఇనాం పదం తొలగించి పట్టా భూములుగా నమోదు చేయాలి



**పుల్లల చెరువు పెన్ పవర్ జనవరి 8**

పుల్లలచెరువు మండలం చౌటపల్లి రెవిన్యూ గ్రామంలో భూములను ఇనాం భూములుగా రికార్డులలో తప్పుగా నమోదు చేశారని చౌటుపల్లి రైతులు ఈరోజు గ్రామ సచివాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో సిబ్బందికి అర్జీ ఇచ్చారు. చౌటపల్లి భూములు 1952 కు ముందు ఇనాము భూములుగా ఉండేవని వాటిని అప్పటి అధికారులు విచారణ చేసి ఇనాం తొలగించి 1972లో రైతు వారి పట్టా భూములుగా రికార్డులో చేర్చి రైతులకు పట్టాలు, పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వడం జరిగింది. అయితే దీనికి సంబంధించి గత ప్రభుత్వంలో జరిగిన భూ రీ సర్వేలో రెవెన్యూ అధికారులు మరలా ఇనాం అని తప్పుగా నమోదు చేయడం జరిగింది. దీనివలన చౌటపల్లి రైతులు ఈ భూములకు సంబంధించి క్రయ,విక్రయాలు జరుపుకొనుటకు రిజిస్ట్రేషన్లు చేసుకొనుటకు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు ఈ సమస్యను గుర్తించి ఇనాం అనే పదమును రికార్డులలో నుండి తొలగించి రైతు వారి పట్టా భూములుగా నమోదు చేయలని రైతులు విజ్ఞప్తి చేసుకున్నారు.

## ఒంగోలులో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

**ఆర్ సి ఇన్ చార్జ్ యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 8**

ఇండ్ల స్థలాలు, సాగు భూముల సాధనకై ఈ నెల 10వ తేదీన ఒంగోలులో జరిగే మహాధర్నా ను జయప్రదం చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి దేవండ్ల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం యర్రగొండపాలెం లోని సీపీఐ కార్యాలయంలో చలో కలెక్టరేట్ గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గత వై.సి.పి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాలలో ఒకటిన్నర సెంట్లు, పట్టణ ప్రాంతాలలో ఒక సెంటు చొప్పున ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగిందని, ఆయా ఇండ్ల స్థలాలు గ్రామాలకు, పట్టణాలకు దూరంగా నివాసయోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించడంతొ లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇచ్చిన ఇండ్ల స్థలాలను ఇప్పటివరకు కొన్నిచోట్ల స్థలాలు చూడలేదన్నారు. అర్హులైన ఇండ్లులేని పేదలకు ఇళ్ళ స్థలం ఇవ్వాలని, పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతంలో 3 సెంట్లు ఇచ్చి ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలని కోరారు.ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు నిధులు పెంచాలని, ఈపాటికే ప్రభుత్వ భూముల్లో ఇళ్ళు నిర్మించుకొని నివాసముంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలన్నారు. భూమిలేని పేదలకు ప్రభుత్వ భూములు పంచాలన్నారు. జిల్లాలోని అటవీ బంజరు భూములను గిరిజనులకు పంచాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో అసైన్మెంట్ కమిటీలు పునరుద్ధరించాలని, ప్రభుత్వభూములను అక్రమంగా ఆక్రమించుకున్న భూబకాసురులపై చర్యలు తీసుకుని వారినుండి భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేసారు. ఒంగోలు కలక్టర్ కార్యాలయం ఎదుట జరిగే మహాధర్నాకు ఇండ్లులేని పేదలు, సాగుభూమిలేని పేదలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయవలసినదిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# టెన్త్ విద్యార్థులు 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలను పాటించాలి

**ఉత్తమ ఫలితాలు సాధనకు కార్యాచరణ ప్రణాళిక దోహదం.**
**వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.**
**నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు కృషి చేయాలి.**
**ఉత్తమ ఫలితాలు సాధనకు తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో అవసరం.**
**ప్రభుత్వ హైస్కూల్ లో టెన్త్ విద్యార్థుల స్టడీ అవర్స్ ను సందర్శించిన కొమరోలు ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం.**





**కొమరోలు పెన్ పవర్ జనవరి 8**

జిల్లా విద్యాశాఖ నిర్దేశించిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను ఉపాధ్యాయులు, విద్యార్థులు సమర్థవంతంగా పాటించగలిగితే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఉత్తమ ఫలితాలు తప్పనిసరిగా వస్తాయని కొమరోలు మండల విద్యాశాఖ అధికారి 2 బొర్రా వెంకటరత్నం పేర్కొన్నారు. బుధవారం ఆయన కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో నిర్వహిస్తున్న పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ ను సందర్శించి పరిశీలించారు. బుధవారం బయాలజికల్ సైన్స్ సబ్జెక్టు లో సైన్సు ఉపాధ్యాయులు విశ్వరూప చారి విద్యార్థులకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు .ఆ సందర్భంగా ఎంఈఓ వెంకటరత్నం విద్యార్థులను సబ్జెక్టు పై పలు ప్రశ్నలు వేయగా, విద్యార్థులు ఇచ్చిన సమాధానాలతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలోని ప్రభుత్వ ,జిల్లా పరిషత్ ఎయిడెడ్ హైస్కూల్ లలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పదో తరగతి విద్యార్థులకు ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రతిరోజు నాలుగు సబ్జెక్టులపై స్టడీ అవర్స్, పరీక్షలు, మూల్యాంకనం తదితర అంశాలను అమలు చేసేందుకు వంద రోజులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారన్నారు. ఆ మేరకు కొమరోలు లోని ప్రభుత్వ హై స్కూల్లో అమలు జరుగుతున్న కార్యాచరణ ప్రణాళికను పరిశీలించానని, ప్రభుత్వ హైస్కూల్లో కార్యాచరణ ప్రణాళిక సమర్థవంతంగా అమలు చేస్తున్నారని అంటూ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు . విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇస్తున్న సూచన సలహాలను పాటిస్తూ పదో తరగతి పరీక్షలలో నూరు శాతం ఉత్తీర్ణత తో పాటు, అన్ని సబ్జెక్టులలో మంచి మార్కులు సాధించాలని ఆయన కోరారు. తల్లిదండ్రులు కూడా పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారికి తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అశ్వినీ కుమార్, బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయులు విశ్వరూప చారి, తదితరులు పాల్గొన్నారు.

## కొమరోలు మండలంలో ముగిసిన రెవిన్యూ సదస్సులు

**డిసెంబర్ 6వ తేదీన అల్లినగరం నుంచి ప్రారంభమై**
**ఈనెల 8వ తేదీ తాటిచెర్ల రెవెన్యూ గ్రామం తో ముగిసిన గ్రామ రెవెన్యూ సదస్సులు.**
**గ్రామ సభ రెవెన్యూ సదస్సులకు లభించిన విశేష స్పందన -కో కొల్లలుగా అర్జీలు సమర్పించిన రైతులు.**






**కొమరోలు పెన్ పవర్ జనవరి 8**

కొమరోలు మండలంలో గత నెల ఆరవ తేదీ నుంచి ప్రారంభమైన గ్రామ రెవెన్యూ సదస్సులు ఈనెల 8వ తేదీతో ముగిశాయి. మండలంలోని 21 రెవెన్యూ గ్రామాలు 53 మజరా గ్రామా లలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. గత నెల ఆరవ తేదీన అల్లినగరం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుతో మొదలైన సదస్సులు ఈ 8వ తేదీ తాటిచెర్ల రెవెన్యూ గ్రామంలో నిర్వహించిన సదస్సులతో ముగిశాయి. మండలంలో నిర్వహించిన అన్ని గ్రామ రెవెన్యూ సదస్సులకు రైతుల అధిక సంఖ్యలో పాల్గొని భూ సమస్యలపై కోకొల్లలుగా అర్జీలు సమర్పించారు. వాటిలో అధిక శాతం తమ పొలాలకు ఆన్లైన్ చేయాలని ,తమ సర్వే నెంబర్లకు రెడ్ మార్క్ పడిందని దాన్ని తొలగించాలని ,పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని, అసైన్మెంట్ పట్టాలు మంజూరు చేయాలని, తమ భూములకు సరిహద్దులు నిర్ణయించి రెవెన్యూ రికార్డులలో నమోదు చేయాలని కోరుతూ రైతులు అర్జీలు అందజేయగా మరికొందరు యువకులు కుల దృవీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని కోరుతూ అర్జీలు సమర్పించారు. కాగా ఈనెల 8వ తేదీ బుధవారం తాటిచెర్ల మోటు లో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుకు 54 అర్జీలు అన్యాయని తాసిల్దార్ భాగ్యలక్ష్మి తెలిపారు. సదరు రెవెన్యూ సదస్సులు తాటిచెర్ల పంచాయతీలోని హసనాపురం, ముత్తరాసుపల్లి నాగిరెడ్డిపల్లి తదితర గ్రామాలకు చెందిన రైతులు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ ,మండల సర్వేయర్ పఠాన్ సిలార్ ఖాన్, తాటిచెర్ల విఆర్ఓ షేక్ ఇక్బాల్, వీఆర్ఏలు రైతులు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్ తాటిచెర్ల లో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో అర్జీలు స్వీకరిస్తున్న తహసిల్దార్.

## పదవ తేదీన అల్లినగరం హైస్కూల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం

**2000 -2005 సంవత్సరాల మధ్య ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులతో ఆత్మీయ సమావేశం.**
**సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కాపురం ఉప విద్యాశాఖ అధికారి సామ్యూల్ జాన్.**
**ఆనాటి ఉపాధ్యాయులకు పాదాభిషేకం, ఘన సన్మానం -పూర్వ విద్యార్థులందరూ సమావేశానికి హాజరు కావాలి.**




**కొమరోలు పెన్ పవర్ జనవరి 8**

కొమరోలు మండలం అల్లినగరం గ్రామంలోని మునగనూరి వెంకటసుబ్బయ్య అండ్ సన్స్ జిల్లా పరిషత్ హై స్కూల్లో ఈ నెల 10వ తేదీన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లుగా పలువురు పూర్వ విద్యార్థులు ప్రకటనలో తెలిపారు. 2000 -2005 మధ్యకాలంలో పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివిన విద్యార్థులతో ఆత్మీయ సమావేశం నిర్వహించనున్నట్లుగా వారు తెలిపారు .ఆ కార్యక్రమానికి పాఠశాల ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు దాసరి గురుస్వామి అధ్యక్షత వహిస్తారని , మార్కాపురం ఉపవిద్యా శాఖ అధికారి సామ్యూల్ జాన్ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారని వారు తెలిపారు. సమావేశ ప్రారంభంలో ఆనాటి ఉపాధ్యాయులు, ముఖ్య అతిథులకు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికి వారిని వేదిక వద్దకు చేర్చడం తోపాటు కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులకు పాదాభిషేకం చేసి శాలువా పూల మాలలు జ్ఞాపికలతో ఘనంగా సర్మానించే కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని వారు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థులలో ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి తామంతా కలిసికట్టుగా కృషి చేసేందుకు నిర్ణయించుకున్నట్లుగా వారు తెలిపారు. కావున 2000 -2005 మధ్యకాలంలో అల్లినగరం హైస్కూల్లో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థులు తప్పనిసరిగా హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని గండి చిన్న తిరుమలయ్య, రెడ్డి చర్ల చంద్రశేఖర్ రాజు ,(అజార్) సానే మల్లికార్జున, గండి తిరుమలయ్య, షేక్ నాయబ్ రసూల్ (ఎమ్మెస్ రెస్టారెంట్ ),కవలకుంట్ల మధుబాబు గంజల గురువారెడ్డి, నక్క రమణ ఏ వి ఎల్ నారాయణ, శ్రీనివాస రెడ్డి పాల్గుళ్ల రవీంద్రారెడ్డి బాల సింగరయ్య బాలరాజు శేఖర్ రాజు, కదిరే పోగు తిరుమలయ్య, (చక్రి )దాసరి మాలకొండయ్య, రఫీ, మహబూబ్ బాషా ,చల్లా సింగరయ్య, వెంకటేశ్వర్లు ,రమేష్ చౌదరి, అక్కి సీత ,పార్వతి రెడ్డి, బాలరాజు, హసీనా తదితరులు తెలియజేశారు.

## ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం అభివృద్ధికి 30 లక్షలు విడుదల

**- వారం రోజుల్లో టెండర్ల ప్రక్రియ**
**- కొద్ది రోజుల్లో అందుబాటులోకి స్టేడియం**
**- ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వెల్లడి**



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**

పర్చూరు ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రం అభివృద్ధికి ప్రభుత్వం రూ 30 లక్షల విడుదల చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే ఏలూరి పర్చూరు ఎన్టీఆర్ క్రీడా వికాస కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలని ట్రాన్స్పోర్ట్ ,యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి మండిపల్లి రాంప్రసాద్, ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అనిమిని రవి నాయుడుకు లేఖ రాశారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో క్రీడా వికాస కేంద్రాన్ని నిర్మించామని గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ప్రారంభోత్సవానికి నోచుకోలేదన్నారు. దీంతో క్రీడా వికాస్ కేంద్రం పిచ్చి మొక్కలతో శిధిలావస్థకు చేరుకుంది. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ఏలూరి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ప్రభుత్వం అసంపూర్తి పనులు పూర్తి చేయడంతో పాటు బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం , జిమ్, వాకింగ్ ట్రాక్, ఫెన్సింగ్ నిర్మాణం కోసం నిధులను విడుదల చేసినట్లు ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. వారం రోజుల్లో ఈ పనులకు టెండర్లు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఎన్టీఆర్ క్రీడా వికాసాన్ని ఏర్పాటు చేశామని, కొద్ది రోజుల్లోనే దీనిని అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు.

## డివిజన్లో పర్యటించిన కమిషనర్

**పారిశుద్ధ్యం, ఆక్రమణలపై దృష్టి**

**క్రైమ్ రిపోర్టర్. ఒంగోలు. పెన్ పవర్. జనవరి 8**

ఒంగోలు నగరంలోని 15వ డివిజన్ రామనగర్ ప్రాంతంలో నగరపాల సంస్థ కమీషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు పర్యటించారు. ప్రధానంగా రామనగర్ లో గ్రీన్ బెల్ట్, ఆక్రమణలు, సైడ్ కాలవలు వాటిపై స్థానిక కార్పొరేటర్ చింతపల్లి గోపి తో చర్చించారు. ఆ డివిజన్లో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించి క్రింది స్థాయి సిబ్బందికి సూచనలు సలహాలు అందజేశారు. ట్రంకు రోడ్డు మెయిన్ కాలువ వద్ద ఏర్పాటు చేస్తున్న గ్రీన్ బెల్ట్ ను ఏకంగా పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు చేశారు. కమీషనర్ వెంట డి ఈ పద్మజ, సర్వేర్ శ్రీనివాస్ రావు, పారిశుధ్య కార్మికులు సచివాలయ సిబ్బంది ఉన్నారు.



# సకాలంలో సకల సేవలు -హోమ్ ట్రై యింగ్ యాప్ ద్వారా సేవలు

## ఇంటి వద్దకే వచ్చి సకల సేవలు అందించే వ్యవస్థకు శ్రీకారం. ఓఎంసీ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు





**క్రైమ్ రిపోర్టర్. ఒంగోలు. పెన్ పవర్. జనవరి 8**

పెద్దపెద్ద నగరాల తరహాలో గృహాలకు అవసరం అయినటువంటి సకల సేవలను హోమ్ ట్రైన్ ఒంగోలు యాప్ ద్వారా ఆన్లైన్లో సేవలను ఉపయోగించుకోవటానికి మంచి అవకాశం అని ఒంగోలు నగరపాల సంస్థ కమిషనర్ అక్కడ కోడూరు వెంకటేశ్వరరావు అన్నారు. ఒంగోలు నగరంలోని అద్దంకి బస్టాండ్ సెంటర్లో గల మెప్మా కార్యాలయంలో గృహ సేవల నైపుణ అభివృద్ధికి దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమ్ ట్రైన్ యాప్ ద్వారా గృహాలలో అవసరమైన రిపేర్ల కొరకు ఈ శిక్షకులు అందుబాటులో ఉంటారని అన్నారు. ఏసీ రిపేర్, టీవీ రిపేర్, కార్పెంటర్, ప్లంబర్, బ్యూటీ పార్లర్, బార్బర్, పెయింటింగ్ తదితర వాటిలో ఈ శిక్షను ఇచ్చి వారికి గుర్తింపు కార్డు, సర్టిఫికేట్, యూనిఫారం, అందించి వారి యొక్క వివరాలను ఆన్లైన్లో ఉంచుతామని నగరంలో అవసరమైన ప్రజలు ఆన్లైన్ ద్వారా సేవలు ఉపయోగించుకొని వారికి ఆరుతోషకం అందించవచ్చు అని అన్నారు. మెప్మా పీడీ తేళ్ల రవికుమార్ మాట్లాడుతూ గృహ సేవలు నైపుణ అభివృద్ధికి ఒంగోలు నగర పరిధిలోని 97 మంది దరఖాస్తు చేసుకున్నారని ఆ దరఖాస్తులను పరిశీలించి వారు యొక్క వివరాలను ఆన్లైన్లో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. హోమ్ ట్రైన్ యాప్ ను ఉపయోగించుకొని త్వరితగతిన సకల సేవలు పొందవచ్చని వీరందరూ ఆన్లైన్లో నమోదు చేసుకోబడి వారి యొక్క ఫోన్ నెంబర్లు కూడా అందుబాటులో ఉంటాయని అన్నారు. మెప్మా హోమ్ ట్రై యింగ్ వారితో ఒప్పందం చేసుకుందని అన్నారు.దరఖాస్తు చేసుకున్న వారికి శిక్షణ అనంతరం సేవలలోకి అందుబాటులోకి వస్తారని ఒక నెలలో కనీస సగటు ఆదాయం రానివారికి మెప్మా పారితోషకం కూడా అందిస్తుందని వారు తెలిపారు. పట్టణంలోని ప్రజలందరూ ఈ నూతన అవకాశాన్ని ఉపయోగించుకొని ఎక్కడికి వెళ్లకుండా ఆన్లైన్ ద్వారా సేవలను ఉపయోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ మిషన్ మేనేజర్ కల్పన, సంతోష్ కుమార్, జయ్ కుమార్, సి ఓ లు, ఆర్ పి లు, వృత్తికి సంబంధించిన దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ ని పరిశీలించిన ఈ ఆర్డి



**పుల్లల చెరువు పెన్ పవర్ జనవరి 8**

పుల్లల చెరువు మండల కేంద్రములో డంపింగ్యార్డ్ నిర్మానము చేపట్టిన కొన్ని నెలలకే గాలి వానలకు పై రేకులు లేచిపోయిన ఏ అధికారులు పట్టించు కోలేదు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బదిలీల పై వచ్చిన ఈ వార్డి యలక శ్రీను స్పందించి డంపింగ్ యార్డ్ పై కప్పు ఏర్పాటు చేసి, పారిశుధ్యం పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ గ్రామంలో వీధి లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది.ప్రతి పనిలో రాజీ పడకుండా తనదైన శైలితో ముందుకు వెళ్తున్నాడు.డంపింగ్ యార్డ్ పై కప్పు ఏర్పాటు చేసిన పనిని పర్యవేక్షించి, డంపింగ్ యార్డ్ కి రంగులు వేయాలని పారిశుద్ద్య సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ కో–ఆర్డినేటర్ కలివెల శామ్యూల్, గంగవరం సెక్రెటరీ హనుమంతు నాయక్, పుల్లలచెరువు నీటి సంఘం అధ్యక్షులు కొలుకులూరు కుమార్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి

# ఎన్డీఏ కూటమి ధ్యేయం



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 8**

ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించడం, ఆంధ్ర ప్రదేశ్ పర్యటన లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన , ప్రారంభోత్సవాలు, చేసిన సంధర్భంగా గిద్దలూరు పట్టణ రైల్వే స్టేషన్ లో బుధవారం జరిగిన ఒక కార్యక్రమంలో బి జే పీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపి సెట్టి ఉదయ్ శంకర్ రైల్వే సీనియర్ అధికారి లక్ష్మినారాయణ జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, జిల్లా ఏస్ సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య,పట్టణ బీజేపీ జనరల్ సెక్రటరీ మునగ నూరి రామకృష్ణ, సూరే రామ చంద్రుడు , రైల్వే స్టేషన్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# కొమరోలు మండలానికి బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలు మంజూరు

**33 యూనిట్లకు 64 లక్షలు మంజూరు .**

**ఈడబ్ల్యూఎస్ యాక్షన్ ప్లాన్ కింద ఓబి ఎంఎంఎస్ 7 యూనిట్ల కు 12 లక్షలు మంజూరు.**

**జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటుకు రెండు యూనిట్ల గాను 16 లక్షలు కేటాయింపు.**

**ఈడబ్ల్యూఎస్, ఈబీసీ , రెడ్డి, కమ్మ ఆర్యవైశ్యులకు 7 యూనిట్లకు 12 లక్షలు మంజూరు.**

**వివరాలు వెల్లడించిన కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి.**



**కొమరోలు పెన్ పవర్ జనవరి 8**

కొమరోలు మండలానికి 2024 -25 ఆర్థిక సంవత్సరానికి బీసీ కార్పొరేషన్ ద్వారా బ్యాంకు లింకేజీ సబ్సిడీ రుణాల యూనిట్లు జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా మంజూరు చేశారని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి తెలిపారు. కొమరోలు మండలానికి 33 యూనిట్ల గాను 64 లక్షల రూపాయలు ,ఈడబ్ల్యూఎస్ యాక్షన్ ప్లాన్ కింద ఓబి ఎంఎంఎస్ 7 యూనిట్లకు 12 లక్షలు, జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటు కొరకు రెండు యూనిట్లు మంజూరు కాగా అందుకుగాను 16 లక్షల రూపాయలు టార్గెట్ గా నిర్ణయించడం జరిగిందన్నారు. అలాగే ఓబి ఎంఎంఎస్ రుణాల సంబంధించి ఈ డబ్ల్యూ ఎస్, ఈ బీసీలకు రెండు, రెడ్డి కులస్తులకు మూడు ,కమ్మ కులస్తులకు ఒకటి, ఆర్యవైశ్యులకు ఒకటి మొత్తం ఏడు యూనిట్లకు 12 లక్షలు మంజూరు చేశారని ఆయన తెలిపారు .జనరిక్ షాపులు ఏర్పాటు చేసుకునే వారు బీఫార్మసీ చేసిన సర్టిఫికెట్ తో ఓబి ఎంఎంఎస్ సైట్లో సంబంధిత సచివాలయాల ద్వారా లేదా మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తులు ఆన్లైన్ ద్వారా చేసుకోవాలని ఆయన తెలిపారు. దరఖాస్తులు చేసుకునే సమయంలో ఎవరి గ్రామానికి సంబంధించి ఆ ఏరియా బ్యాంకు ద్వారానే దరఖాస్తు చేయవలసి ఉంటుందని ఆయన వివరించారు .ఈ ప్రక్రియ ఈనెల 8వ తేదీ నుండి 16వ తేదీ వరకు దరఖాస్తులు నమోదు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు. కావున అర్హత కలిగిన బీసీ కులాలకు సంబంధించి అన్ని కేటగిరీలకు చెందిన లబ్ధిదారులు, ఎకనామికల్లి వీకర్ సెక్షన్, ఈ బీసీ, రెడ్డి ,కమ్మ ,ఆర్యవైశ్యుల కులస్తులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆయన తెలిపారు .లబ్ధిదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు ,కుల ధృవీకరణ పత్రం ,బ్యాంకు పాస్ పుస్తకాల జిరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవలసి ఉంటుందని ఆయన వివరించారు. కావున మండలంలోని లబ్ధిదారులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని బీసీ కార్పొరేషన్ ద్వారా మంజూరయ్యే రుణాలు పొంది ఆర్థిక స్వావలంబన సాధించాలని ఎంపీడీవో మస్తాన్ వలి కోరారు.

# జంగిల్ క్లియర్ లో భాగంగా పిచ్చి కంప తొలగించిన పంచాయితీ అధికారులు





**దొనకొండ జనవరి08 పెన్ పవర్**

మండలంలో తేదీ 8/1/ 2025న ప్రకాశం జిల్లా ఉప కార్యనిర్వహణ అధికారి మరియు దొనకొండ మండలం ప్రత్యేక అధికారి పి బాలమ్మ ఆదేశముల మేరకు దొనకొండ మండల పరిషత్తు అభివృద్ధి అధికారి ఎం శ్రీదేవి సలహాల మేరకు మరియు షేక్ ఆదం షఫీ మండల పరిషత్ విస్తరణ అధికారి వారి సూచనల మేరకు దొనకొండ గ్రామపంచాయతీ సర్పంచ్ కొంగలేటి గ్రేస్ రత్నకుమారి అధ్యక్షతన దొనకొండ పంచాయతీ కార్యదర్శి పోట్ల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో బాధాపురం జగనన్న కాలనీ మరియు ఎన్టీఆర్ కాలనీలలో విపరీతంగా చెట్లు మిలిసి అడవిగా మారిన లేఔట్లను చెట్లు పీకి డ్రోజరు వేయు కార్యక్రమం జరుగుతున్నది.

# రోగుల పట్ల వైద్య సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలి...

**సకాలంలో రక్త పరీక్షలను ఆన్లైన్లో నమోదు చేయాలి....**

**ల్యాబ్ టెక్నీషియన్స్ ను హెచ్చరించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి.....**





**సిటీ రిపోర్టర్ పెన్ పవర్ ఒంగోల్ జనవరి 08**

జిల్లా మలేరియా ఆఫీస్ నందు బుధవారం నాడు ల్యాబ్ టెక్నీషియన్ తో జిల్లా వైద్యాధికారి రివ్యూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ల్యాబ్ టెక్నీషియన్స్ ను డిఎంహెచ్ఓ రివ్యూ చేస్తు పి హెచ్ సి కి వచ్చే పేషెంట్లు పట్ల మర్యాదగా వ్యవహరించాలని అలాగే ప్రతి ఒక్కరు సమన్వయం పాటించాలని అన్నారు. ల్యాబ్ నందు జరిగే అన్ని పరీక్షలు క్రమ పద్ధతిలో చేయాలని, నెలవారి రిపోర్టులు కూడా సమయానికి అందే విధంగా చూడాలని ఆదేశించారు . మలేరియా కేసు గుర్తించిన వెంటనే వైద్యాధికారికి, జిల్లా మలేరియా అధికారికి వెంటనే తెలియపరచాలని చెప్పారు. ల్యాబ్ టెనిషిన్ ప్రతిరోజు చేసిన రక్తపరీక్షల వివరములను ఐ.హెచ్.ఐ.పి. పోర్టల్ లోని యల్. ఫారం నందు నమోదు చేయాలని హెచ్చరించారు. అదేవిధముగా వారాంతపు నివేదికలను ఐ.యమ్ .ఎస్. పోర్టల్ నందు నందు చేయాలని మాసాంతపు నివేదికలను యమ్ 4 ఫారం నందు నమోదు చేయాలని ప్రతి రోజు యల్ ఫారం మధ్యాహ్నం 3 గంటల లోపల ఐ.హెచ్.ఐ.పి. పోర్టల్ నందు తప్పకుండ నమోదు చేయవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఏ ఏమ్ ఓ పి శ్రీనివాసులు, ఏస్ యు ఓ సాగర్, ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

# రైతు భూమి సమస్యలు పరిస్కారం కోసమే రైతు సదస్సులు

**తహాశిల్దార్ అంజనేయరెడ్డి**



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 8**

రైతుల భూసమస్యల పరిస్కారమే పభుత్వ లక్ష్యంగిద్దలూరు తహాశిల్దార్ ఎం ఆంజనేయరెడ్డి పేర్కొన్నారు బుధవారం నాడు స్థానిక మండల రెవిన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతు సదస్సులో పాల్గొని ప్రసంగించారు.రైతు సదస్సుల ద్వారా రైతు సమస్యల తెలుసుకొని వాటిని తమపరిధిలో ఉంటే పరిస్కారం చేస్తామని , పరిధి దాటితే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిస్కారానికి కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూసమస్యల పరిస్కారం కోసమే రైతు సదస్సుల నిర్వ హించేందుకు, అధికారులను గ్రామాలకు పంపి రైతు భూ సమస్యలను తెలుసుకొని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమస్యల పరిస్కారం చేసేవిధం గా ఆదేశాలు ఇచ్చిందని, ఇది ఎంతో ప్రతిష్టాత్మకం కార్యక్రమం అన్నారు. రైతు ఈ సదస్సుల ద్వారాఎన్నో సమస్యల పరిష్కరించుకుంటున్నారని పేర్కొన్నారు. రైతుల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలించి సత్వరపరిస్కారనికి చర్యలు చేపడతామన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు . ఈ సదస్సులో మొత్తం 31 అర్జీలు దాఖలయ్యాయని ఇందులో ముటేషన్ కోసం 20 అర్జీలు, భూసర్వేకు9, ల్యాండ్ గ్రాబింగ్ కు 1 ,22 ఏ యాడింగ్ కు 1 అర్జీలు వచ్చాయన్నారు.

# చిత కంటి వైద్య పరీక్ష శిబిరంలో 45 మంది రోగులకు పరీక్షలు

***నంద్యాల శాంతిరాం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం నిర్వహణ.***

***11 మందికి శుక్లాలు ఉన్నట్లుగా గుర్తింపు.***

***ఆపరేషన్ చేయించుకునేందుకు ఉత్సాహం చూపిన ఒకరు.***



**కొమరోలు పెన్ పవర్ జనవరి 8**

కొమరోలు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆవరణలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 45 మంది రోగులకు పరీక్షల నిర్వహించినట్లుగా క్యాంపు కోఆర్డినేటర్ రామమూర్తి తెలిపారు.నంద్యాల శాంతిరాం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఆ సందర్భంగా శాంతిరాం వైద్యశాల ఆప్తాల్మిక్ అసిస్టెంట్ రోగులకు పరీక్ష నిర్వహించారు . పరీక్షలు నిర్వహించిన 45 మందిలో 11 మందికి శుక్లాలు ఉన్నట్లుగాను, వారికి ఆపరేషన్ చేయవలసిన ఆవశ్యకత ఉన్నట్లు తెలిపారు.అయితే ఒక్కరు మాత్రమే ఆపరేషన్ చేయించుకునేందుకు ఉత్సాహం చూపారని రామ్మూర్తి తెలిపారు. ఆపరేషన్ చేయించుకునేందుకు ఉత్సాహం చూపే రోగులను తమ వాహనంలో ఉచితంగా నంద్యాలలోని శాంతిరం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి, అక్కడ ఉచితంగా వైద్య పరీక్షలు, ఆపరేషన్ చేసి సురక్షితంగా చేరవేస్తామని ,రోగితోపాటు సహాయకునికి కూడా ఉచిత రవాణా ,భోజన ,వసతి సౌకర్యం కల్పిస్తామని రామ్మూర్తి తెలిపారు.

# నకిలీ పెన్షన్ దారుల ఏరివేతకు వైద్య బృందాల తనిఖీలు





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**

యన్.టి.ఆర్. భరోసా పెన్సషన్ ల పథకానికి సంబంధించి జిల్లా కలెక్టర్ తమీమ్మ అన్సారియా ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయ అధికారి. డాక్టర్ సూరిబాబు బుధవారం ఒంగోలు నగర పరిధిలోని రాజీవ్ నగర్ ప్రాంతాల్లో, సంతనూతల పాడు మండలంలో పడమర తకెళ్లపాడు గ్రామములో యన్.టి.ఆర్. భరోసా పెన్సషన్ ల పథకానికి సంబంధించిన పెంక్షన్ దార్లను వైద్య బృందంతో కలిసి తనిఖీ నిర్వహించారు. ప్రసుత్తం యన్.టి.ఆర్. భరోసా పెన్షన్ ల పథకానికి సంబంధించిన లబ్ధిదారుల వారి వారి ఇళ్లకు వెళ్లి వాస్తవ అర్హులయిన లబ్ధిదారులను వైద్య బృందంచే ప్రత్యక్షంగా పరీక్షించి వారికి గతంలో ఇచ్చిన సర్టిఫికేట్స్ లను పరిశీలించారు. ఈ సందర్భముగా వైద్య బృందం పరిశీలనలో ప్రసుత్తం పెన్షన్ తీసుకొనుచున్న అనర్హులయిన వారి వివరములను పై అధికారులకు నివేదికను సమర్పిస్తాము అని తనిఖీ అధికారులు తెలిపారు. అర్హులయిన లబ్ధిదారులకు ఖచ్చితముగా యన్.టి.ఆర్. భరోసా పెన్షన్ పథకానికి సంబంధించిన మంజూరు పత్రాలను అందజేస్తామని తెలిపారు. భవిషత్ లో ఎవరు అయినను నకిలీ పత్రాలతో పెన్షన్ కొరకు దరఖాస్తు చేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమములో స్పెషలిస్ట్ డాక్టర్స్ డాక్టర్ కె.విజయచంద్ , డాక్టర్ ఉడతా నిర్మల, డాక్టర్ ఎస్.గిరిరాజ్, డాక్టర్ ఆంజనేయులు ప్రాధమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారులు డాక్టర్ హరిణి, డాక్టర్ వాణి, కె. వెంకట్రావు యూనిట్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## అయిన ముక్కల అసనాబాద్ గ్రామాలలో పొలం పిలుస్తోంది

**పెద్ద దోర్నాల పెన్ పవర్ జనవరి 8**

మండలం లోని అయినముక్కల, హసనాబాద్ గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డి జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామం లో సాగు చేసిన శెనగ, మిరప పంటలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేసారు. అలాగే ఎన్ పి ఎస్ ఎస్ ఎ పి పి గురించి రైతులకు అవగాహనా కల్పించ డం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎ వి ఓ, వి హెచ్ సి ఏ, పి ఎ లు పాల్గొన్నారు.



## చిరు ధాన్యాలతో తయారు చేసిన బిస్కట్లు పై క్షేత్రస్థాయి పరిశీలన




**కందుకూరు పెన్ పవర్, జనవరి 8:**

కృషి విజ్ఞాన కేంద్రం, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డా. బి. నీహారిక పలుకూరు గ్రామం నందు బియ్యం తౌడు, చిరు ధాన్యాలతో తయారు చేసిన బిస్కట్లు పై యొక్క వినియోగదారుల అంగీకారం క్షేత్రస్థాయి పరిశీలన ఇచ్చారు. ఇందులో బాగంగా చిరు ధాన్యాలు (రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు, అరికలు, సామలు) నందు పీచు పదార్ధాలు, బి-కాంప్లెక్స్ విటమిన్లు కనిజాలు (క్యాల్షియం, ఇరాన్, జింక) బియ్యం, గోధుమలు కన్నా అధికంగా ఉంటాయి అని తెలియజేశారు. మేలైన ఆరోగ్యానికి ధీటైన చిరునామా ఈ చిరు ధాన్యాలు అన్నారు. రోజు వారి ఆహారంలో చిరు ధాన్యాలను తీసుకోవడం వలన పోషకాహార లోపం మరియు వివిధ ఆరోగ్య సమస్యలు (మలబద్ధకం, ఊబకాయం, మధుమేహం, కీల నొప్పులు, రక్తహీనత, రక్తపోటు, గుండ జబ్బులు, క్యాన్సర్లు) రాకుండా అరికట్టవచ్చు అను తెలిపారు. అలాగే చిరు ధాన్యాలు రైతు నేస్తాలు. వాతావరణ ప్రతికూల పరిస్థితుల్లో, నీటి ఒత్తిడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో కూడా చిరు ధాన్యాలు పండించవచ్చు. ఇవి చీడ, పీడలకు తక్కువగా గురి అవుతాయి అని తెలిపారు.

## ఏ.కే.యూ వి.సి మూర్తిని కలిసిన ఎస్.బి.ఐ. రీజినల్ మేనేజర్



**బ్యూరో పెన్ పవర్ ప్రకాశం జనవరి 8**

నూతన సంవత్సర కార్యక్రమాలలో భాగంగా భారతీయ స్టేట్ బ్యాంకు ఒంగోలు రీజినల్ మేనేజర్ ఎస్.గున్నేశ్వర రావు మంగళవారం సాయింత్రం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తిని మర్యాద పూర్వకంగా కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రాంగణంలో ఉన్న వి.సి ఛాంబర్ నందు ఆర్.ఎం. గుణ్ణేశ్వర్ రావుతో బాటు ఎస్.బి. ఐ ఒంగోలు ఆర్.ఎం.సి.ఏ. సునీల్ కుమార్, విశ్రాంత బ్యాంకు ఉద్యోగి జానకిరామయ్య తదితరులు తమ సిబ్బందితో కలిసి వి.సి ప్రొఫెసర్ మూర్తికి ఘనంగా శుభాకాంక్షలు తెలియజేయడం తోబాటుగా బ్యాంకు డైరీ,క్యాలెండర్లు గౌరవ పూర్వకంగా ఉపకులపతి ప్రొఫెసర్ మూర్తికి అందజేశారు.వీరితో పాటు ఆంధ్రకేసరి యూనివర్శిటీ పరిధిలో గుర్తింపు పొందిన పలు కళాశాలల యాజమాన్యాలు, ప్రధానాచార్యులు ఆయనను కలుసుకొని మర్యాద పూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు.

## పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశాల్లో పాల్గొన్న ఎంపి మాగుంట

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**

పబ్లిక్ అకౌంట్స్ కమిటీ స్టడీ టూర్ పర్యటనలో భాగంగా బుధ వారం ముంబై లోని ఎస్ టి రెజిస్ హోటల్ లో జరిగిన పలు అంశాలపై ఏర్పాటైన సమావేశాల్లో ఒంగోలు ఎం పి మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. ఆర్థిక మంత్రిత్వ శాఖ, రెవెన్యూ డిపార్టమెంట్, సిజిఎస్టీ సెంట్రల్ ఎక్సైజ్ చీఫ్ కమీషనర్, సెంట్రల్ బోర్డు ఆఫ్ ఇండైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ (సిబిఐసి), గూడ్స్ అండ్ సర్వీసెస్ నెట్వర్క్ ( జిఎస్టీఎన్) ప్రతినిధులతో జిఎస్టీ క్రింద వాపసు క్లెయిమ్ ల ప్రాసెసింగ్ గురించి సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, బయో టెక్నాలజీ డిపార్ట్మెంట్ ప్రతినిధులతో మెడికల్ బయో టెక్నాలజీ ప్రోగ్రాం క్రింద ప్రాజెక్టుల నిర్వహణ , పలు అంశాలపై చర్చించారు. కమిటీ చైర్మన్ కె.సి. వేణు గోపాల్ , కమిటీ సభ్యులు పాల్గొన్నారు.






# టూ వీలర్స్ మెకానిక్స్ కు అండగా ఉంటా -ఎమ్మెల్యే ఇంటూరి








**కందుకూరు పెన్ పవర్, జనవరి 8**

పట్టణంలోని ఇస్లాంపేట, షాదీఖానా నందు కందుకూరు బైక్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవానికి ముఖ్యఅతిథిగా కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెకానికల్ సంక్షేమానికి తాను ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. బైక్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టబోయే ప్రతి కార్యక్రమానికి తన మద్దతు ఉంటుందని మీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమ వద్దకు రావచ్చని తెలిపారు. బైక్ మెకానిక్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అందించే స్వయం ఉపాధి పథకాలకు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు.

ప్రతి బైక్ మెకానిక్ సభ్యుడు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా వచ్చే వెల్ఫేర్ కార్డు తీసుకోవాలని బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు తెలిపారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా దురదృష్టవశాత్తు ఏదైనా అనుకోని ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే మీ కుటుంబానికి ప్రభుత్వం ద్వారా వచ్చే ఆర్థిక సహాయం కుటుంబానికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. కందుకూరు పట్టణంలో పేదలందరికీ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసే సందర్భంలో బైక్ మెకానిక్స్ సభ్యులు ఎవరికైనా ఇళ్ల స్థలం లేకుండా అర్హులైన వారికి తప్పనిసరిగా ఇంటి పట్టాలు మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని బైక్ మెకానిక్ అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాంబాబు, లేబర్ ఆఫీసర్ మేరీ సుజాత, రాష్ట్ర టూపర్ అసోసియేషన్ అధ్యక్షులు డి ధర్మా, కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు బైక్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ సంస్కృతి స్కూల్‌లో ముగ్గుల పోటీలు










**కందుకూరు పెన్ పవర్, జనవరి 8**

పట్టణంలోని గుర్రం వారి పాలెం లోని శ్రీ సంస్కృతి స్కూల్ లో సంక్రాంతి సంబరాలలో భాగంగా ముగ్గుల పోటీలను చైర్మన్ కొంకా చంద్రశేఖర్ ఆదేశాల మేరకు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఇతరులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతి శివరాత్రి సులోచన,యనమల శ్రీదేవి రెండవ బహుమతి కొండమూరి సౌజన్య,మూడవ బహుమతి కొండూరి సుమతీ లకు అత్తోట హాస్పిటల్ డాక్టర్ ఉండవల్లి సౌందర్య చేతుల మీదగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివకుమార్, వైస్ ప్రిన్సిపాల్ శోభారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పంటల బీమా వర్తించాలంటే.. పంట నమోదు తప్పనిసరి

**ఏఓ ప్రసన్న రంగలక్ష్మి**



**కొనకనమిట్ల పెన్ పవర్ జనవరి 8**

మండలంలోని వెలిగండ్ల మరియు మునగపాడు గ్రామంలోని రైతు సేవా కేంద్రాల పరిధిలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా పంటలను పరిశీలించి తదుపరి గ్రామ సభ నిర్వహించి కంది పంటలో ఆశించే పురుగుల నివారణ చర్యలు రైతులకు వివరించారు. రబీ సీజన్ కి సంబంధించి ఈ పంట నమోదు చేస్తున్నారని,పంట వేసిన ప్రతి ఒక్క రైతు కూడా నమోదు చేసుకోవాలని మినుము, అలసంద, పొగాకు, శనగ, మిరప,వరి మొదలైన పంటలకు పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి తెలియచేసారు. కందిలో మచ్చల పురుగు ఆశించిదని నివారణకు సంబంధించి పురుగు మందుల వివరాలను తెలియచేసి వాటిని పిచికారి చేసుకోవాలని తెలిపారు.మరి ముఖ్యంగా పంట వేసిన ప్రతి ఒక్క రైతు పంట నమోదు చేసుకుంటేనే పంట భీమా వర్తిస్తుందని కొనుగులు కేంద్రాలలో పంట అమ్ముకోవడానికి వీలుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఏఏలు మరియు రైతులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి

## - జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**



ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించి, ప్రభుత్వ ఆసుపత్రి పట్ల మరింత గౌరవాన్ని పెంచే విధంగా వైద్యులు పనిచేయాలని జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు.బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని (జీజీహెచ్) సందర్శించి అన్ని విభాగాల హెచ్ఓడిలతో సమావేశమై, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ, అందిస్తున్న వైద్య సేవలపై క్షుణ్ణంగా సమీక్షించారు. సంబంధిత డాక్టర్లు, అధికారులతో విభాగాల వారీగా ఆసుపత్రుల నిర్వహణకు అవసరమైన బడ్జెట్ వివరాలు సమీక్షించి, లోపాలను సరిచూసుకుని వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించి, ప్రభుత్వ ఆసుపత్రి పట్ల మరింత గౌరవాన్ని పెంచే విధంగా వైద్యులు పనిచేయాలన్నారు. వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అలసత్వం వహించరాదన్నారు. వైద్యాధికారులు,అనుబంధ శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ఆసుపత్రికి వచ్చే రోగుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా పర్ఫామెన్స్ ఇండికేటర్స్ లో మంచి ప్రతిభ చూపాలని జిల్లా కలెక్టర్ , వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లా ప్రధాన ఆసుపత్రులలో ఓపి సేవలు, ల్యాబ్ టెస్ట్ లు, ఐపి సేవలు సామర్థ్యాన్ని పెంచాలన్నారు. రోగులకు వసతులు కల్పించుటలో ఆసుపత్రులకు కావలసిన సదుపాయాల కల్పనకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఆస్పుపత్రిలో చేపట్టాల్సిన మరమత్తులు తక్షణం చేపట్టాలని జిల్లా కలెక్టర్, ఎపిఎంఎస్ఐడిసి అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి కావలసిన ఎక్విప్మెంటు, వైద్య పరికరాలు కొనుగోలుకు అవసరమైన ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్, ఆసుపత్రి సుపరింటెండెంట్ ను ఆదేశించారు. ఈ సమావేశంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. జమున, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏడు కొండలు, ఎపిఎం ఎస్ఐడిసి అధికారులు, వివిధ విభాగాల హెచ్ ఓడి లు తదితరులు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## కిషోర్ వికాసం పై ఏర్పేడు ఎంపీడీవో ఆఫీస్ నందు శిక్షణా కార్యక్రమం




**శ్రీ కాళహస్తి – పెన్ పవర్, జనవరి 08**

ఏర్పేడు మండల ప్రాజెక్టు పరిధిలో కిషోర్ వికాసం పై శిక్షణా కార్యక్రమం ఏర్పేడు ఎంపీడీవో ఆఫీస్ నందు సిడిపిఓ కృష్ణ మంజరి సమక్షంలో నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మహిళా సంరక్షణ అధికారులు మెడికల్ డాక్టర్లు జూనియర్ లెక్చరర్లు హాజరవ్వడం జరిగింది. కిశోర వికాసం కార్యక్రమం గురించి వారికి వివరించడం జరిగింది. కిషోర్ వికాసం అనే కార్యక్రమం ప్రస్తుత రోజుల్లో పిల్లలకు చాలా అవసరం అని పిల్లలు సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని సిడిపిఓ కృష్ణ మంజరి తెలియజేశారు. యుక్త వయసులో పిల్లలు తప్పుదారిలో పడుతున్నారని వారిని సరి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉంది అని ఈ కిషోర్ వికాస కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది.

## శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో
# బాలికలకు దుప్పట్లు పంపిణీ









**శ్రీ కాళహస్తి – పెన్ పవర్, జనవరి 08.**

శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న బాలికల వసతి గృహంలో మెడికల్ అసోసియేషన్ ద్వారా బాలికలకు దుప్పట్లు పంపిణీ చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మన మధుసూదన్ రావు మీడియాతో మాట్లాడుతూ శ్రీ కాళహస్తి పట్టణంలో మెడికల్ అసోసియేషన్ ద్వారా ఎన్నో సేవాకార్యక్రమాల నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ గ్రామాల చుట్టుపక్కల నుంచి బాలికలు చదువుల కోసం హాస్టల్లో ఉండడం వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయం అందించడం జరుగుతోందని అలాగే మా శ్రీ కాళహస్తి మెడికల్ అసోసియేషన్ తరపున బాలికలకు దుప్పటి పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. గత కరోనా టైంలో మెడికల్ అసోసియేషన్ తరపున కరోనా టాబ్లెట్, మాస్కులన ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. రాబోయే రోజుల్లో మా మెడికల్ అసోసియేషన్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా సెక్రెటరీ రాము గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు అమరా జనార్ధన్, నందా మెడికల్ అధినేత నంద, అసోసియేషన్ సెక్రెటరీ కొండేటి గోపాల్,ట్రెజరర్ కార్తీక్ రెడ్డి, ఉపాధ్యక్షులు కొండేటి చక్రపాణి, మెడికల్ అసోషియేషన్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి – డి.ఆర్.డి.ఏ

### ప్రాజెక్ట్ డైరక్టర్ టి. రవికుమార్




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**

కమ్యూనిటీ బేసిడ్ ఆర్గనైజెషన్ యొక్క పాలన, నాయకత్వం పై శిక్షణ, గవర్నెన్స్, సబ్ కమిటీలు, సంస్థాగత నిర్మాణము ( ఐబి) విభాగంలో ఉన్న పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని డి.ఆర్.డి.ఏ, వెలుగు ప్రాజెక్ట్ డైరక్టర్ టి. రవికుమార్ ఆదేశించారు. బుధవారం జరిగిన టిటిడిసి ట్రైనింగ్ నందు ఏసీ లు, ఏపియం లు, సిసి ల 2 రోజుల శిక్షణ శిబిరము జరిగింది. జిల్లాలోని 38 మండలాలలోని ఏసీ లు, ఏపియం లు, సిసి ల 2 రోజుల శిక్షణ క్రార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండలాల్లో, గ్రామాలలో శిక్షణ నిర్వహించి నాయకత్వం, పాలన పై ఇ.సి మెంబెర్స్ కు కమ్యూనికేషన్, నిర్ణయం తీసుకోవడం, సమస్య-పరిష్కారం, నాయకత్వం పై శిక్షణ ఇవ్వవలసినదిగా ఆదేశించారు. ముఖ్యంగా డిశంబర్ -2024 నెలలో అందరు సిబ్బంది బాగా పనిచేయటము వలన మొబైల్ బుక్ కీపింగ్ నందు రాష్ట్రం లో 3 వ స్థానములో ఉన్నామని, పెండింగ్ వున్న ఎస్ హెచ్ జి ఇన్కం సర్వే, ఎస్ హెచ్ జి గ్రేడింగ్, లోకోస్,విపిఆర్పీ, సిఐఎఫ్ రికవరీలో ముందంజలో వుండాలని ఆదేశించారు. సిబ్బంది తమ పరిధిలోని ఎస్ హెచ్ జి సభ్యులందరికీ ప్రభుత్వం వారు అమలుచేయుచున్న అన్ని పథకాలు అందచేయుటంలో ముందంజలో వుండాలని, అందరు కష్టపడి పనిచేయాలని అన్నారు. ఈ శిక్షణకు ప్రాజెక్ట్ మేనేజర్ సి.హెచ్ నరసింహారావు, లీగల్ కో ఆర్డినేటర్ బెజ్జం రమేష్ ఏసీ లు, ఏపియం లు, సిసిలు పాల్గొన్నారు.

## ఇరు వర్గాలపై కేసులు నమోదు




**పొన్నలూరు పెన్ పవర్ జనవరి 8**

మండలంలోని చౌటపాలెం గ్రామంలో ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై కె అనూక్ తెలిపారు. వివరాల ప్రకారం చౌటపాలెం గ్రామానికి చెందిన బోయపాటి జ్యోత్స్న పై అదే గ్రామానికి చెందిన నడిపినేని నరసింహం అను అతను పొలాల గొడవల విషయంలో జ్యోత్స్న పై గొడవపడి చెప్పు తో కొట్టి చంపుతానని బెదిరించాడని జ్యోత్స్న పొన్నలూరు పోలీస్ స్టేషన్లో పిర్యాదు ఇవ్వగా ఎస్సై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదే గ్రామానికి చెందిన నడిపినేని కిరణ్ తన పొలం వెళ్తుండగా అదే గ్రామానికి చెందిన అనుమోలు ప్రసాద్ చెంచురామయ్య బోయపాటి జ్యోత్స్న అను ముగ్గురు తన పొలం లోనికి వెళ్లకుండా అడ్డుపడి కొట్టి చంపుతానని బెదిరించారని కిరణ్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేస్తున్నట్లు, ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె అనూక్ తెలిపారు.

## మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలి

### – శర్మ కళాశాల విద్యార్థుల ర్యాలి




**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**

మనిషిని శారీరకంగా మానసికంగా ఆరోగ్యపరంగా ఆర్థికంగా కుంగదీయడంతో పాటు నేర ప్రవృత్తిని రేకెత్తించి సామాజిక అశాంతికి కారణమవుతున్న మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు.. యువత మాదక ద్రవ్యాల వైపు ఆకర్షితులు కాకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని సి ఎస్ ఆర్ శర్మ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శ్రీనివాస రావు పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు శర్మ కళాశాల విద్యార్థులు బుధవారం చేపట్టిన ర్యాలీని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అనంతరం శర్మ కళాశాల విద్యార్థులు సీతారామ పురంతో పాటు పలు ప్రాంతాలలో ప్లె కార్డులతో ర్యాలీని నిర్వహించారు. విద్యార్థులు చేపట్టిన ర్యాలీ పలువురిని ఆకట్టుకుంది. ఇంగ్లీషు లెక్చరర్ గాయత్రి.. మోహన్.. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శాస్త్రి తదితరులు పర్యవేక్షించారు.మాదక ద్రవ్యాల ఉత్పత్తి వినియోగం పంపిణీ వంటి వాటి వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వ్యాస రచన పోటీ నిర్వహించారు. వ్యాస రచన పోటీ విజేతలకు త్వరలో బహుమతులను అంద చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ ఎం శ్రీనివాస రావు ప్రకటించారు. తాము మత్తు పదార్థాల వాడకానికి దూరంగా ఉంటామని.. ఆదర్శ సమాజ సాధనకు కృషి చేస్తామని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

## రాగ రంజితం.. తిరుప్పావై ప్రవచనామృతం



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 08**

భగవత్ సాక్షాత్కారం కోసం చేసే వ్రతాలలో్ఞనదశను దాటించి ప్రేమదశకు చేర్చే అత్యున్నత వ్రతం తిరుప్పావై వ్రతమని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, స్వర్ణకంకణ గ్రహీత పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆళ్వార్ దివ్యప్రబంధ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గాంధీరోడ్డులోని గీతామందిరంలో జరుగుతున్న తిరుప్పావై ప్రవచనం బుధవారం 24వ రోజుకు చేరుకుంది. ఈ పాశురం పోత్తి పాశురంగా, మంగళశాసన పాశురంగా ఆధ్యాత్మిక ప్రపంచంలో ప్రసిద్ధిగాంచిందని అన్నారు. ఈ సందర్భంగా భక్తబృందం గోదాదేవిగా, శ్రీకృష్ణుడు వేషధారణలతో గీతా మందిరాన్ని బృందావనంలా మరిపించారు. శ్రీకృష్ణుడి విగ్రహాన్ని సుందరంగా అలంకరించి స్వామి వారికి సామూహికంగా హారతులుపట్టారు. ఈ కార్యక్రమంలో గీతామందిరం భక్త బృందం కృష్ణ, సురేఖ, దోగిపర్తి సుబ్రమణ్యం, రాజేశ్వరి, మువ్వల సుబ్బారావు, విజయలక్ష్మి, గుర్రం రాజేష్, చీమకుర్తి శివ తదితరులు పాల్గొన్నారు.



**జసంతపేట సాయిబాబా మందిరంలో..:** సంతపేట సాయిబాబా మందిరంలో జరుగుతున్న తిరుప్పావై ప్రవచనాల్లో భాగంగా టిటిడి ఆల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు 24వ పాశురం ప్రాశస్త్యాన్ని వివరించారు. భక్తబృందం ఆధ్వర్యంలో స్వామి వారికి హారతులు పట్టి గోవిందనామ స్మరణ చేశారు. ముందుగా తిరుప్పావై పాశురాలను గోష్టి గానం చేశారు. సంతపేట సాయిబాబా మందిరం ఆండాళ్ సేవాసమితి నిర్వాహకురాలు దామచర్ల ప్రసన్నకుమారి, అర్చకులు సుధాకర్, సాయి, రామకృష్ణ పూజా కార్యక్రమలను నిర్వహించారు. మందిరం అధ్యక్షులు అలహరి చెంచలరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభించిన శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ రాజు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 8:**
ఎం.ఆర్.ఓ ఆఫీస్ దగ్గర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ను ప్రారంభోత్సవం చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు .ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి , పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు బాపట్ల రెడ్ క్రాస్ యూనిట్ ప్రెసిడెంట్ ?నారాయణ భట్టు ,సి.హెచ్.ముగలేశ్వరావు , బూర్లె



రామసుబ్బారావు తదితరులు;పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# వేటపాలెంలో వైసీపీకి ఎదురు దెబ్బ

## టిడిపిలో చేరిన వేటపాలెం మండల వైసిపి యూత్ కీలక నేత ఆవుల అశోక్





**వేటపాలెం, జనవరి 08,పెన్ పవర్**
చీరాల నియోజకవర్గ పరిధిలో వైసీపీ పరిస్థితి రోజు రోజుకీ బలహీన పడిపోతుంది. వైసీపీ కీలక నేతలలో అత్యధి కంగా,తెలుగుదేశం పార్టీలోకి వలస వెళ్లిపోవడంతో, పార్టీ పరిస్థితి ఇబ్బందికరంగా మా రింది. ఈ క్రమంలో వేటపాలెం మండలంలో, వైసిపి యూత్ కీ లకనేతగా వ్యవహరించిన, వైసిపి వేటపాలెం మండలం యూత్ అధ్యక్షులు ఆవుల అశోక్ తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దు లూరి మహేందర్ నాథ్ సమ క్షంలో, తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆవుల అశోక్ టిడిపి కండువా కప్పి, సాదరంగా పార్టీలోకి మహేందర్ నాథ్ ఆహ్వానించారు. పార్టీని కృషి చేయాలని, అశోక్ తో మహేం ద్ర నాథ్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆవుల అశోక్ మాట్లా డుతూ, నియోజకవర్గ అభి వృద్ధికి ఎమ్మెల్యే కొండయ్య, చేస్తున్న కృషిని చూసి, నియోజకవర్గ అభివృద్ధిలో పాలుపంచుకునే అవకాశం కోసం, ప్రజా సంక్షేమం కోసం, తెలుగుదేశం పార్టీలో చేరటం ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే కొండయ్యతో పాటు ఆయన తనయులు టిడిపి యువనేత అమర్నాథ్, అధికా ర ప్రతినిధి మహేంద్ర నాథ్ ల కృషి ప్రశంసనీయమని, వేట పాలెం మండల అభివృద్ధికి, వారి సూచనలను అనుసరి స్తూ, ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.

# బాపట్ల పట్టణ నూతన అధ్యక్షునిగా బ్రహ్మాండం బాల నారాయణని ఏకగ్రీవం

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 8**
బాపట్ల పట్టణ నూతన అధ్యక్షునిగా బ్రహ్మాండం బాల నారాయణ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల పట్టణ మాజీ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ సంస్తాగత నిర్మాణంలో భాగంగా ఈరోజు జిల్లా ఎన్నికల అధికారి శ్రీమతి యడ్లపాటి స్వరూపారాణి, సహ అధికారి జగన్నాథ శాస్త్రి, జిల్లా అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ, పట్టణ ఎన్నికల అధికారి అడపాల శ్రీరామయ్య పార్టీ నాయకులతో చర్చించి బ్రహ్మాండం బాలనారాయణ ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. తాజా మాజీ అధ్యక్షుడు మామిడి రమేష్ కుమార్ చేతులమీదుగా నియామకపత్రం, మినిట్స్ బుక్ ను నూతన అధ్యక్షునికి అందచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పై అధికారులకు ఎప్పటికప్పుడు సూచనలు చేసి పరిష్కరించే ప్రయత్నం చేస్తానని చెప్పారు. అలాగే పట్టణ పార్టీ ప్రతినిధి గా సీనియర్ నాయకుడు బాబూ నాగేంద్ర కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు తిరుపతయ్య, నాళం నరేష్, గుండ్రెడ్డి శ్రీహరి, తిలక్, కొట్ర రామకృష్ణ, నరాలశెట్టి శ్రీనివాస్, కొక్కిలిగడ్డ శ్రీనివాస రాజు, బాలాజీ, భావనారాయణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ కూరగాయలు మార్కెట్ను పరిశీలించిన బాపట్ల శాసనసభ్యులు వేగేసిన

## మార్కెట్లో సమస్యలు తల ఎత్తకుండా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చిన శాసనసభ్యులు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 8:**
బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని యన్.టి.అర్ కూరగాయల మార్కెట్ ను ఈ రోజు ఉదయం శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మునిసిపల్ కమీషనర్ .జి.రఘునాథ రెడ్డి తో కలిసి పరిశీలించారు.మార్కెట్ భవన సముదాయము ను దాటి బయట అక్రమంగా నిర్మించిన పందిరిని,ఇతర ఆక్రమణ లను తొలగింపజేశారు. రైతు బజార్ బయట మరియు మార్కెట్ పరిసరాల బయట రోడ్ల పై వ్యాపార విక్రయాలు నిర్వహిస్తే సహించేది లేదన్నారు.హోల్ సేల్ వ్యాపారస్తులకు జి.బి.సి. రోడ్డు విలియంబుత్ కాలేజ్ దగ్గరలోని ప్రభుత్వ స్థలమును శాసనసభ్యులు పరిశీలించి దానిని చదును చేసి అందుబాటులో ఉంచాలని కమిషనర్ ని ఆదేశించారు. అనంతరం జి.బి.సి రోడ్డు లోని డ్రైనేజీ ని పరిశీలించి డ్రైనేజీ నీరు రోడ్డుపై నిలిచి ఉండడాన్ని గురించి సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసు కున్నారు, త్వరితగతిన నీరు నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కి సూచించారు.ఈ పర్యటనలో ఆయన వెంట పట్టణ ప్రణాళిక అధికారి యస్.మల్లికార్జున రావు మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్. డి.ప్రసాద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు,శివరామకృష్ణ, షేక్ ఇమామ్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీ.డి శ్రీనివాసరావు, పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు.

# జల వనరుల సంరక్షణ, పంట కాల్వలు, చెరువుల గట్ల బలోపేతానికి రూ.9.28 కోట్ల నిధులు అత్యవసరంగా కావాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి...



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 8**
ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సాధికారత సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ పి సిసోడియ అమరావతి నుంచి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ నెలలో బాపట్ల జిల్లాలో వరద విపత్తు నిర్వహణపై జిల్లా కలెక్టర్ తో ఆయన మాట్లాడారు. విపత్తు సమయంలో ఎదుర్కొన్న అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కృష్ణానది వరద విపత్తును సమర్థంగా ఎదుర్కొన్నామని, బాపట్ల జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో నిస్వార్థంగా పనిచేసిందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి సిసోడియాకు వివరించారు. ఆగస్టు నెలలో రూ.రెండు కోట్ల నిధులు, సెప్టెంబర్ మాసంలో మరో రూ.ఐదు కోట్ల నిధులు బాపట్ల జిల్లాకు విడుదల అయ్యాయన్నారు. కృష్ణానది వరద విపత్తుతో జిల్లాలో వేలాదిమంది నిరాశ్రయులైన వారికి ఆశ్రయం కల్పించి, యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టామన్నారు. రూ.6.31 కోట్ల నిధులు ఖర్చు అయ్యాయని తెలిపారు. మిగిలిన రూ.69 లక్షలు ప్రభుత్వానికి పంపుతామన్నారు. దెబ్బ తిన్న గృహాలు, పంటలకు నష్టం వాటిల్లిన వారందరికీ రూ.45 కోట్లను ప్రభుత్వమే నేరుగా పంపిణీ చేసిందన్నారు. ఎలాంటి బకాయిలు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. వరద విపత్తు సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనుమతుల మేరకు కాల్వల గట్లు, చెరువు కట్టల బలోపేతానికి ప్రతిపాదనలు పంపామన్నారు. అత్యవసరం పరిస్థితుల నేపథ్యంలో పనులు చేపట్టడానికి సీఎం అనుమతుల మేరకు అధికారికంగా మంజూరు చేశామన్నారు. వాటికి తక్షణమే నిధులు ఇవ్వాలని కోరారు. కరకట్టల పునరుద్ధరణ ఎంతో అవసరమని వివరించారు. స్పందించిన ఎండి సిసోడియ తక్షణమే నిధుల విడుదలకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అగ్నిమాపక, విపత్తుల నిర్వహణ, నివారణ అధికారి మాధవ నాయుడు, జె జెనమ్మ, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారీగా మద్యం సీసాలు స్వాధీ నం చేసుకుని సీజ్ చేసిన వేట పాలెం ఎస్సై వెంకటేశ్వర్లు

## 265 మద్యం సీసాలు సీజ్
## వ్యక్తిపై కేసు నమోదు..




**వేటపాలెం, జనవరి 08, పెన్ పవర్**
వేటపాలెం మండలం పరిధిలోని కఠారివారిపాలెం శివార్ల లోని మద్యం డంప్ ని, అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, వేటపాలెం ఎస్. ఐ. వెంకటేశ్వర్లు, తమ సిబ్బంది తో కలిసి, కనుగొని, భారీగా మద్యం సీసాలు స్వాధీనం చేసుకోవడంతో పాటు, నిందితుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.., వేటపాలెం ఎస్సై మీసాల వెంక టేశ్వర్లు,తన సిబ్బందితో సాధా రణ గస్తీలో భాగంగా, కఠారివా రిపాలెం వెళుతుండగా, పోలీ సులను చూసి, చేతిలో ఉన్న గోనె సంచి తో పారిపోతున్న వ్యక్తిని, వెంబడించి, పట్టుకొని సోదాలు చేయగా, సంచిలో మద్యం బాటిళ్లు ఉండటంతో, అతని వివరాలు తెలుసుకుని, సోదాలు చేయగా, సమీప పొలంలోని పొదల్లో, మద్యం బాటిల్స్ ఉండటాన్ని గుర్తిం చారు. విచారణలో దేశాయిపే ట పంచాయితీ, దంతం పేట గ్రామానికి చెందిన బొడ్డు నాగ శంకర్ గా, నిందితుడ్ని పోలీసు లు గుర్తించారు. పట్టుబడిన మద్యం బాటిల్స్ లలో 180 మి.లీ.బాటిల్స్ 260, బీరు బాటిల్స్ 25 లను స్వాధీనం చేసుకుని, నిందితుడు నాగ శంకర్ పై కేసు నమోదు చేసి, రిమాండ్ కు పంపుతున్నట్లు, ఎస్సై వెంకటేశ్వర్లు మీడియా కు తెలిపారు. అక్రమ మద్యం అమ్మకాలు జరిపితే, కఠినంగా వ్యవహరిస్తామని ఎస్సై హెచ్చ రించారు. మద్యం డంప్ ను పట్టుకున్న, వేటపాలెం ఎస్ ఐ ని, పోలీసు సిబ్బంది ని, చీరాల డిఎస్పి ఎండి మొయిన్, రూర ల్ సీఐ శేషగిరిరావు, లు అభి నందించారు.

# చీరాలసెయింట్ ఆన్స్‌లో మూడురోజుల బూట్‌కాంప్, హ్యాకధాన్ వర్క్ షాప్




**చీరాల, జనవరి 08, పెన్ పవర్**
చీరాల సెయింట్ ఆన్స్ కాలేజ్ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో, ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫీషిల్ ఇంటలిజె న్స్, మెషీన్ లెర్నింగ్ విభాగ విద్యార్థులకు బూట్ క్యాంప్, హ్యాకధాన్ ను ప్రారంభించిన ట్లు, కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెం ట్ శ్రీమంతుల లక్ష్మణరావు సం యుక్తంగా తెలిపారు. ఆర్టిఫీషి యల్ ఇంటలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ ఇంటర్ నెట్ ఆఫ్ థిం గ్స్ విభాగాల వారి, సంయుక్త ఆధ్వర్యంలో, మూడు రోజుల వర్క్‌షాప్ ను, ఈ నెల 8 నుం డి 10వ తేది వరకు, 3 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు, కళా శాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగ దీష్ బాబు తెలిపారు. వర్క్ షాప్ ను, హాక్ బోట్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఎ.ఐ.యం.ఎల్ విభాగాధిపతి డాక్టర్ సిహరికిషన్ తెలిపారు. బూట్‌కాంపు, హెకధాన్ ను, మహన్, సూర్యలు వారి బృం దం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్లు, ఐ.ఒ.టి విభాగాధిపతి డాక్టర్ యస్. ఇంద్రనీల్ తెలి పారు. కార్యక్రమాన్ని ప్రారం భించి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ బాబు మాట్లా డుతూ, వినూత్న ఆలోచనల ద్వారా, టెక్నాలజిలో ఉన్నత మైన స్దానంలో స్థిర పడవచ్చు నని తెలిపారు. కళాశాల అక్రిడి టేషన్స్ డైరెక్టర్ డాక్టర్ సి.సు బ్బారావు మాట్లాడుతూ, హెక ధాన్ వంటి కార్యక్రమాలలో పాల్గొనటం ద్వారా, విద్యార్థు లు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఎదగవచ్చునని తెలిపారు.ఈ బూట్ క్యాంప్ నందు, ఆర్డినో ప్రోగ్రామింగ్, డేటా విజోవలైజేషన్ మొదల గు టెక్నాలజీస్ పై అవగాహన కల్పించి, ప్రయోగాలను నిర్వ హిస్తారని తెలిపారు. ఇంటర్ నెట్ ఆఫ్ థింగ్స్, ఆర్టిఫీషిల్ ఇంటలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ విభాగ అధ్యాపకులు, బి.టెక్ రెండవ, మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ వర్క్ షాప్ కు హాజరవుతున్నారు.

# ఆగని రేషన్ బియ్యం దందా



**విజయవాడ, జనవరి 8, పెన్ పవర్:** సీజ్ ద షిప్ డ్రామా ముగిసింది. రేషన్ బియ్యం పట్టుబడిన స్టెల్లా నౌక కాకినాడ పోర్టు విడిచిపోయింది. రేషన్ బియ్యం అక్రమాలు మాత్రం ఆగలేదు. కొద్ది నెలల క్రితం చోటు చేసుకున్న హంగామాతో రేషన్ బియ్యం ధర మాత్రం కిలోకు రెండు రుపాయలు పెరిగింది ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డు కట్ట వేస్తామంటూ చేసిన హంగామా ప్రకటనలకే పరిమితం అయ్యింది. ఊరురా రేషన్ బియ్యం అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పోర్టుల్లో తనిఖీలు, మిల్లుల్లో సోదాలతో రేషన్ బియ్యం స్మగ్లింగ్‌కు అడ్డు కట్ట పడుతుందని భావించినా అందుకు భిన్నంగా క్షేత్ర స్థాయిలో పరిస్థితి ఉంది. గతంలో దొంగచాటుగా సాగిన వ్యవహారం ఇప్పుడు బహిరంగంగానే సాగుతోంది. ఊరురా మొబైల్ డెలివరీ యూనిట్లలోనే బియ్యం కొనుగోళ్లు సాగుతున్నాయి. గతంలో సివిల్ సప్లైస్ అధికారులు ఆకస్మిక తనిఖీలు చేస్తారనే భయం కాస్తో కూస్తో ఉండేది. ప్రస్తుతం ఆ భయం కూడా పోయింది.ఏపీలో మూడు నెలల క్రితం రేషన్ బియ్యం అక్రమ తరలింపు వ్యవహారాలపై జరిగిన హంగామాతో రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యం వ్యాపారానికి అడ్డుకట్ట పడుతుందని భావించారు. కాకినాడ పోర్టులో పవన్ కళ్యాణ్ సీజ్ ద షిప్ ఎపిసోడ్‌తో ఈ దందాకు అడ్డుకట్ట పడినట్టే అనుకున్నారు. పవన్ కళ్యాణ్ స్వయంగా తనిఖీలు చేసిన స్టెల్లా నౌకకు సైతం కస్టమ్స్ క్లియరెన్స్ లభించడంతో సోమవారం బయల్దేరి వెళ్లిపోయింది.రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ బియ్యం వ్యాపారాల సిండికేట్లు చేతులు మారినట్టు ప్రచారం జరుగుతోంది. ప్రతి జిల్లాలో మండలాల వారీగా రేషన్ దుకాణాలను నడిపించే అక్రమ సిండికేట్లలో కొత్త ముఖాలు ప్రవేశించాయి. ఇప్పటి వరకు ఈ తరహా దందాలు నడిపిన వ్యక్తుల చేతుల్లోంచి కొత్త వ్యక్తులు వాటిని దక్కించుకున్నారు. ప్రతి మండలంలో ఉన్న రేషన్ దుకాణాలను అధికార పార్టీల నేతల అనుచరులు తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ప్రభుత్వం పేదల కోసం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం తినడానికి వినియోగించే సన్న రకాలు కాకపోవడంతో రేషన్ బియ్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతోంది.ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ లెక్కల ప్రకారం కోటి 55లక్షల కుటుంబాలు ఉంటే అందులో కోటి 48లక్షల మందికి రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతి ఒక్కరికి నెలకు 5 కేజీల చొప్పున బియ్యం పంపిణీ జరుగుతోంది. ప్రస్తుతం ఉన్న కార్డులకు బియ్యం పంపిణీ కోసం ఏటా 30లక్షల టన్నుల బియ్యం అవసరం అవుతున్నాయి. వీటిలో 80శాతానికి పైగా పక్కదారి పడుతున్నాయి. ప్రభుత్వం ఒక్కో కిలో బియ్యం సేకరించి కార్డులకు అందించడానికి రూ.43.50ఖర్చు చేస్తుంటే ఆ బియ్యాన్ని రూ.10-12కు అమ్మేస్తున్నారు. రాష్ట్రంలో రేషన్ బియ్యం హడావుడి మొదలయ్యాక ఆ ధర రూ.2మేరకు పెంచి కొనుగోలు చేస్తున్నారు.ప్రస్తుతం ఏపీలో కోటి 48లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నవాయి. వీటిలో 92లక్షల కార్డులకు కేంద్ర ప్రభుత్వం నుంచి రేషన్ అందుతోంది. మరో 56లక్షల కార్డుల్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోంది. రేషన్ కార్డులకు అందించే బియ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏటా రూ.5700కోట్లను వెచ్చిస్తోంది. కేంద్రం ఇచ్చే వాటాతో కలిపితే అది రూ.13వేల కోట్లకు చేరువలో ఉంటుంది. రేషన్ కార్డులతోనే ఆరోగ్యశ్రీ, ఫీజు రియింబర్స్‌మెంట?, డిబిటి పథకాలను ముడిపెట్టడంతో ఏదో ఒక మార్గంలో రేషన్ కార్డును దక్కించుకుకుంటున్నారు.చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం అందించే బియ్యాన్ని 90శాతం మంది ఆహారంగా వినియోగించడం లేదు. ప్రభుత్వం బోనస్ కలిపి రైతుల నుంచి కనీస మద్దతు ధరతో కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని పేదలకు ఆహారంగా సరఫరా చేస్తోంది. ఇలా కిలోకు రూ.43.50 ఖర్చవుతోంది. ఒక కుటుంబంలో నలుగురు సభ్యులు ఉంటే వారికి 20కిలోల బియ్యం ప్రభుత్వం రైస్ కార్డుపై ఇస్తోంది. అంటే నెలకు ఒక్కో కుటుంబానికి రూ.870 ఖరీదైన బియ్యం అందుతోంది.అదే బియ్యాన్ని కార్డు దారుడు తీసుకోకుండా రేషన్ దుకాణాలు, మొబైల్ వాహనాలకే వదిలేస్తే కిలోకు రూ.10-12 కార్డుదారుడికి చెల్లిస్తున్నారు. కార్డులో నలుగురు సభ్యులు ఉంటే బియ్యంకు బదులుగా రూ.200 వారికి ఇస్తున్నారు.ఏడాదికి సగటున రూ.10,440 విలువైన బియ్యాన్ని రూ.2400కు అమ్మేసుకుంటున్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి నెల 3,24, 797 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డులకు చెల్లిస్తున్నారు. ఇందులో బీపీఎల్ కార్డులు, ఏపిఎల్ కార్డులు, అంత్యోదయ అన్న యోజన కార్డులు, సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, మిడ్ డే మీల్స్, అన్నపూర్ణ స్కీమ్, అదనపు ఏపిఎల్ కార్డులు ఉన్నాయి. మొత్తం 3.24లక్షల మెట్రిక్ టన్నుల బియ్యంలో 80శాతం పైగా తిరిగి బ్లాక్ మార్కెట్లకే వెళుతోంది. ఏడాదికి రూ.25లక్షల టన్నుల బియ్యం ఇలా పోర్టుల నుంచి తరలిపోతోంది. దీని ద్వారా నేతలు కళ్లు చెదిరేలా సంపాదిస్తున్నారు.రేషన్ కార్డు దారుల నుంచి రూ.10కు కొనుగోలు చేసే బియ్యాన్ని దళారులు రూ.16-18కు మండల, జిల్లా స్థాయి విక్రేతకు అందిస్తారు. ప్రతి జిల్లాలో రేషన్ బియ్యం మాఫియాను నియంత్రించే నాయకులు ఉన్నారు. రేషన్ వాహనాలు, దుకాణాల నుంచి బియ్యాన్ని నేరుగా వీరికి అందిస్తారు. ఒక్కో మండలంలో నెలకు సగటున 250-300 మెట్రిక్ టన్నుల బియ్యం బ్లాక్ మార్కెట్లకు తరలిపోతోంది. ప్రతి నెల రెండున్నర లక్షల కిలోల నుంచి 3లక్షల కిలోల బియ్యాన్ని రేషన్ మాఫియా సొమ్ము చేసుకుంటుంది.జిల్లా స్థాయి మాఫియా

నుంచి మద్యం తయారీ దారులు, ఎగుమతి దారులకు చేరే సరికి దాని ధర గరిష్టంగా రూ.36-38కు చేరుతోంది. రేషన్ కార్డుదారుడికి రూ.10 దక్కితే అదే బియ్యం మీద దళారులు కిలోకు రూ.26-28వరకు సంపాదిస్తున్నారు. ఫలితంగా అన్ని రాజకీయ పార్టీలకు రేషన్ బియ్యం మిఠాయిలా మారింది.ప్రభుత్వం మారిన వెంటనే రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులపై ఉక్కుపాదం మోపుతామని ప్రకటించింది. వాస్తవానికి రేషన్ దుకాణాలు, బియ్యం తరలింపు దందా మాత్రమే చేతులు మారింది. గత ఆర్నెల్లలో గతంలో ఉన్న వారి స్థానంలో కొత్త దళారులు పుట్టుకొచ్చారు.ఒక్కో రేషన్ దుకాణంలో ప్రతి నెల లక్షల రుపాయలు ఆదాయం కనిపిస్తుండటంతో చోట మోట నాయకులు తమ ప్రాంతంలో రేషన్ దందా కోసం ముఖ్యమైన నేతల్ని ఆశ్రయిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొబైల్ డెలివరీ యూనిట్లతో బియ్యం రవాణా చేస్తుండటంతో బ్లాక్ మార్కెటింగ్ యథేచ్ఛగా సాగుతోంది.

# రేపటి నుంచి వైకుంఠ ద్వారా దర్శనాలు

**10 రోజుల పాటు అవకాశం, భారీ ఏర్పాట్లు చేసిన టీటీడీ**

**తిరుమల, జనవరి 8, పెన్ పవర్:** జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు ఏడు లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ ఈవో జె శ్యామలరావు తెలిపారు. పది రోజుల పాటు ప్రత్యేక దర్శనాలు రద్దు చేసినట్లు పేర్కొన్నారుసామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించడమే తమ అత్యంత ప్రాధాన్యత అని టీటీడీ ఈవో జె శ్యామలరావు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో అడిషనల్ ఈవోతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈవో మాట్లాడారు.

వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై వివరించారు. జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు ఏడు లక్షల మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేసిందని తెలిపారు.జనవరి 10 నుంచి 19 వరకు 10 రోజుల పాటు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారం భక్తుల కోసం తెరిచి ఉంటుంది.జనవరి 10న కైంకర్యాల తర్వాత, ప్రోటోకాల్ దర్శనం ఉదయం 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. తరువాత 8 గంటలకు సర్వ దర్శనం ప్రారంభం అవుతుంది.వైకుంఠ ఏకాదశి రోజున(జనవరి 10) ఉదయం 9 నుంచి 11 గంటల వరకు మలయప్ప స్వామి బంగారు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో భక్తులను అనుగ్రహించనున్నారు.అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వాహన మండపంలో మలయప్ప స్వామి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 గంటల నుంచి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తారు.జనవరి 9వ తేదీ ఉదయం 5 గంటల నుంచి తిరుపతిలోని 8 కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 90 కౌంటర్లు, తిరుమలలో ఏర్పాటు చేసిన ఒక కేంద్రంలో 4 కౌంటర్లలో ఎస్ఎస్‌డి టోకెన్లు జారీ చేయనున్నారు.జనవరి 10, 11, 12 తేదీల్లో భక్తులకు 1.20 లక్షల టోకెన్లు జారీ చేసేందుకు ఈ కింద కేంద్రాలు ఏర్పాటు చేశారు.

1. ఇందిరా మైదాన్.
2. రామచంద్ర పుష్కరిణి.
3. శ్రీనివాసం కాంప్లెక్స్.
4. విష్ణు నివాసం కాంప్లెక్స్.
5. భూదేవి కాంప్లెక్స్.
6. రామానాయుడు ఉన్నత పాఠశాల, బైరాగిపట్టెడ.
7. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఓఖీ పల్లి.
8. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుపతిలోని జీవకోన
9. తిరుమల వాసుల కోసం బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్

జనవరి 13-19 వరకు శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్‌లో మాత్రమే అదే రోజు దర్శనానికి రోజువారీ ప్రాతిపదికన టోకెన్లు జారీ చేస్తారు. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనం కోసం ఇప్పటికే 1.40 లక్షల ఎస్ఈడీ టిక్కెట్లు, 19,500 శ్రీవాణి టిక్కెట్లు ఆన్‌లైన్‌లో విడుదలయ్యాయి.

పది రోజుల పాటు ఈ దర్శనాలు రద్దు

ప్రోటోకాల్ వీఐపీలు మినహా, వీఐపీ బ్రేక్ దర్శనం, సీనియర్ సిటిజన్లు, శారీరక వికలాంగులు, శిశువులు ఉన్న తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐలు వంటి ఇతర ప్రత్యేక దర్శనాలు ఈ పది రోజులలో రద్దు చేశారు. తిరుమలలో పరిమిత సంఖ్యలో వసతి అందుబాటులో ఉన్నందున, దర్శన టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే వారి టోకెన్లపై పేర్కొన్న తేదీ, సమయంలో క్యూ లోకి అనుమతిస్తారు. జనవరి 9న తిరుపతిలో ఎస్ఎస్డీ టోకెన్లు జారీ చేస్తారు.జనవరి 19 వరకు శ్రీవారి మెట్టు కౌంటర్లు మూసి ఉంటాయని టీటీడీ ఈవో జె.శ్యామలరావు తెలిపారు. ఈ పది రోజుల్లో సిఫారసు లేఖలు స్వీకరించరన్నారు. పది రోజుల పాటు తిరుమలలో వసతి గదుల ఆన్‌లైన్ బుకింగ్ రద్దు చేసినట్లు పేర్కొన్నారు. సాధారణ భక్తులకు సీఆర్వోలో వసతి కేటాయిస్తారని తెలిపారు.

12 వేల వాహనాలకు పార్కింగ్

జనవరి 8 నుంచి 11 వరకు 4 రోజుల పాటు తిరుమలలో ఎంబీసీ, ఏఆర్పీ, టీబీసీ, కాటేజ్ డోనర్ స్కీమ్ కేటాయింపు కౌంటర్ల మూసివేయనున్నారు. తిరుమలలో

దాదాపు 12 వేల వాహనాలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయనున్నారు. ఎంబీసీ, ఔటర్ రింగ్ రోడ్, ఖీఃఉఊ ఏరియా, పరకామణి భవన్ సమీపంలో పార్కింగ్ స్థలాల ఏర్పాటు చేయనున్నారు. భక్తుల సౌకర్యార్థం టికెట్లపై ఎంట్రీ పాయింట్, దిగే పాయింట్, పార్కింగ్ పాయింట్, పికప్ పాయింట్ వివరాలను ముద్రించారు.

వైకుంఠ ద్వార దర్శనాల భద్రతా ఏర్పాట్లపై తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ.. యాత్రికుల భద్రత కోసం తిరుపతిలో 1200 మంది, తిరుమలలో 1800 మంది పోలీసులతో కలిపి దాదాపు 3000 మంది పోలీసులను మోహరించినట్లు తెలిపారు. తిరుపతి, తిరుమలలోని అన్ని సర్వ దర్శన టోకెన్ల జారీ కేంద్రాల వద్ద టీటీడీ సమన్వయంతో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. తిరుమలలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి నిర్ణీత తేదీ, సమయాన్ని అనుసరించి వైకుంఠ ద్వార దర్శనం చేసుకోవాలని అభ్యర్థించారు.

# కృష్ణా, గోదావరి నేతల మిస్సింగ్

**విజయవాడ, జనవరి 8, పెన్ పవర్:** అధికారం కోల్పోయాక ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల్లో వైసీపీని నడిపించే నాయకుడు లేడన్న చర్చ ఏపీ పాలిటిక్స్‌లో జోరుగా నడుస్తోంది. ఆ జిల్లాల్లో వైసీపీ పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలాగా తయారు అయిందట. వైసీపీ అధికారం చేజారిపోగానే.. బాలారిష్టాలు మొదలయ్యాయి. ఆ జిల్లాల్లో పార్టీని నడిపించే నాయకులు కరువవుతున్నారు.ఒక్కో నాయకుడిని ఏదో ఒక కేసు వెంటాడుతోంది. తెరమరుగైన కేసులను కూటమి ప్రభుత్వం తిరగతోడుతుండడంతో కొందరు వైసీపీ నేతలకు అరెస్టు భయం పట్టుకుంది. ఇందులో ప్రధానంగా మూడు కేసులు వైసీపీ నేతలను ఉక్కబోతకు గురిచేస్తున్నాయి. చంద్రబాబు ఇంటిపై దాడి, మంగళగిరి, గన్నవరం టీడీపీ కార్యాలయాల్లో విధ్వంసం కేసులో పలువురు నేతలు నిందితులుగా ఉన్నారు.ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన పలువురు నేతలు టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అజ్ఞాత జీవితమే గడుపుతున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తమ నోటికి పని చెప్పిన మాజీ మంత్రి కొడాలి నాని, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఇప్పుడు ఎక్కడున్నారో తెలియదు. మాజీ మంత్రి కొడాలిపై నమోదైన రెండు కేసుల్లో కోర్టు బెయిల్ మంజూరు చేసినా, ప్రభుత్వం ఇంకేదైనా కేసులో ఇరికించి లోపల వేస్తుందనే భయంతో కొడాలి నాని కనిపించకుండా తిరుగుతున్నారని లోకల్ టాక్.ఇక గన్నవరంలో టీడీపీ ఆఫీస్‌లపై దాడి కేసులో వల్లభనేని వంశీకి అరెస్ట్ తప్పేలా లేదు. చాలా కాలంగా ముందస్తు బెయిల్‌పై ఉన్న వంశీ.. ఇప్పుడు బెయిల్ రద్దు కావడంతో అరెస్ట్ ఖాయమనే గాసిప్ కృష్ణా జిల్లాలో బిగ్ సౌండ్ చేస్తోంది. ఇప్పటికే ఈ కేసులో వంశీ ముఖ్య అనుచరులు రిమాండ్‌లో ఉన్నారు.

దీంతో వైసీపీ ఓటమి పాలైనప్పటి నుంచి వంశీ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఒకటి రెండు సందర్భాల్లో మినహా ఆయన బయట కనిపించింది లేదు. దీంతో గన్నవరంలో ఆరునెలలుగా వైసీపీ జెండా ఎక్కడా కనరావడం లేదు. దీంతో క్యాడర్ అయోమయస్థితిలో పడిపోయింది.ఎన్నికల్లో ఓటమి తర్వాత కృష్ణా జిల్లాలో కీలకమైన అధ్యక్ష బాధ్యతల్ని పేర్ని నానికి అప్పగించింది వైసీపీ అధిష్టానం. ఇంత వరకు బాగానే ఉన్నప్పటికి, పేర్ని నాని రేషన్ బియ్యం స్కాంలో ఇరుకున్నారు. కేసుల ఎఫెక్ట్‌తో స్పీడ్ తగ్గించేసి కామ్ అయిపోయారు పేర్ని నాని.గన్నవారానికి వల్లభనేని వంశీని, గుడివాడకు కొడాలి నానిని , మచిలీపట్నానికి పేర్ని నానిని ఇన్చార్జులుగా కొనసాగిస్తున్నట్లు జగన్ ప్రకటించినా కేసుల భయంతో ముగ్గురూ క్యాడర్‌కి అందుబాటులో లేకుండా పోయారు. పెడన, పెనమలూరు నియోజకవర్గాల్లో తిరిగి కొత్త వారికి ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించారు. వారు కూడా కనిపించడం లేదని వైసీపీ కార్యకర్తలు ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గన్నవరం నియోజకవర్గాన్ని వీడిన వల్లభనేని వంశీ, గుడివాడకు దూరమైన కొడాలి నాని ఇప్పటివరకు ఎక్కడున్నారో తెలియదు. ఎప్పుడొస్తారో కూడా తెలియని పరిస్థితి నెలకొందిఇక గుంటూరు జిల్లా బాపట్ల మాజీ ఎంపీ నందిగం సురేశ్‌కు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. మరియమ్మ హత్యకేసులో అరెస్టైన నందిగం సురేశ్.. తన పాత కేసుల వివరాలను దాచిపెట్టారన్న కారణంతో ట్రయల్ కోర్టు ఆయనకు బెయిల్ నిరాకరించింది.

దీంతో సుప్రీంకోర్టు కూడా తాము జోక్యం చేసుకోలేమని చెప్పింది.ఇలా చెప్పుకుంటూ పోతే గుంటూరు, కృష్ణా జిల్లాల నేతలు గడప దాటి అడుగు బయట పెట్టడం లేదట. పార్టీ పిలుపునిచ్చిన కార్య క్రమాలకు సైతం వారు దూరంగా ఉంటున్నారు. చివరకు పార్టీ ప్రతిష్టాత్మకంగా పిలుపునిచ్చిన రైతు సమస్యలతో పాటు విద్యుత్ చార్జీలకు పెంపుదలకు వ్యతిరేకంగా చేపట్టిన ఆందోళనల్లోనూ వారు కనిపించలేదు.ఇలానే కంటిన్యూ అయితే భవిష్యత్తులో పార్టీ పరిస్థితి ఏంటి అని కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారంట. రాజకీయాల్లో కేసులు, అరెస్టులు సర్వసాధారణం. కానీ క్యాడర్‌కు భరోసా కల్పించలేని స్థితిలో కీలక నేతలే ఇలా సైలెంట్‌గా ఉంటే భవిష్యత్తులో పార్టీ జండా మోసేదెవరు..? పార్టీ, కార్యక్రమాలకు వచ్చేది ఎవరు, పార్టీని నడిపించేది ఎవరని కార్యకర్తలు పెదవి విరుస్తున్నారని పార్టీ ఇన్నర్ టాక్. మరి చూడాలి ఈ సమస్యని వైసీపీ హైకమాండ్ ఎలా చక్కబెడుతుందో..

## పక్కదారి పడుతున్న కందిపప్పు



**నెల్లూరు, జనవరి 8, పెన్ పవర్:** పేదలకు అందాల్సిన కందిపప్పు పక్కదారి పడుతోంది. చాలా ప్రాంతాల్లో కందిపప్పు సరఫరా తక్కువ అవుతోంది. దీంతో డీలర్లు కొంతమందికే ఇచ్చి.. మిగతా పప్పును వ్యాపారులకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దాదాపు 40 శాతం వరకు లబ్ధిదారులకు కందిపప్పు అందడం లేదని తెలుస్తోంది.సంక్రాంతి పండగ వేళ పేదలు కందిపప్పు కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి నెలా కార్డుదారులకు ఇచ్చే సరఫరాలో కోత విధిస్తున్నారు. డిసెంబర్ నెలలో కూడా అరకొరగా పంపిణీ చేశారు. ఈ నెలలో అయినా అందరికీ ఇస్తారని అనుకున్నారు. కానీ పూర్తి స్థాయిలో కిందిపప్పు రాలేదు. కార్డుదారులకు ప్రతినెలా బియ్యంతో పాటు అరకిలో పంచదార, కిలో కందిపప్పు ఇవ్వాల్సి ఉంది. కానీ.. రేషన్ షాపుల ద్వారా అవి సక్రమంగా అందడం లేదు.బియ్యం, పంచదార అందరికీ ఇస్తున్నా.. 50 నుంచి 60 శాతం మందికి మాత్రమే కంది పప్పు అందిస్తున్నారు. దీంతో 40 శాతానికిపై లబ్ధిదారులకు కందిపప్పు దక్కడం లేదు. రేషన్ దుకాణాలు ద్వారా రాయితీపోనూ రూ.67కే కందిపప్పు వస్తుంది. దీంతో పేదలు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే నిత్యావసరాల ధరలు భారీగా పెరగడంతో.. కందిపప్పు ఇవ్వకపోతే ఎలా అని పేదలు ప్రశ్నిస్తున్నారు.రేషన్ షాపుల నిర్వాహకులు బియ్యంతోపాటు పంచదార, కందిపప్పు ఇవ్వాలి. కానీ చాల చోట్ల బియ్యం, చెక్కర మాత్రమే అందిస్తున్నారు. కొంత మందికి మాత్రమే కందిపప్పు అందించి.. ఇక పప్పు అయిపోయిందని చెబుతున్నారు. అలా నొక్కేసిన పప్పును బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయిపేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడానికి ప్రభుత్వం పలు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని రేషన్ షాపుల ద్వారా అనేక రకాల అవసరమైన సరుకులు అందజేస్తున్నారు. తెల్ల బియ్యం, గోధుమలు, ప్రోటీన్లు అధికంగా ఉండే కందిపప్పు, పంచదార, వంట నూనెను కూడా అందిస్తున్నారు. అప్పుడప్పుడు అవసరాలను బట్టి ఉప్పు, మిరపకాయలను పంపిణీ చేస్తున్నారు.అయితే.. కొన్ని చోట్ల కందిపప్పు సక్రమంగా పంపిణీ చేయడం లేదని, ఫిర్యాదులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని స్పష్టం చేస్తున్నారు. షాపుల్లో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

## రెరా నిబంధనల్ని సరళతరం

**విజయవాడ, జనవరి 8, పెన్ పవర్:** ఏపీలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి చెందేలా రెరా నిబంధనల్ని సరళతరం చేస్తామని మంత్రి నారాయణ ప్రకటించారు. విజయవాడలో రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ(రెరా) కార్యాలయంలో మున్సిపల్ శాఖ కార్యదర్శి, రెరా ఛైర్మన్ కన్నబాబు,రెరా సభ్యులు, అధికారులతో కలిసి మంత్రి ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.క్రెడాయ్, నరెడ్కో ప్రతినిధులతో పాటు బిల్డర్లు, డెవలపర్లు,ప్రజల నుంచి మంత్రి నారాయణ స్వయంగా వినతులు స్వీకరించారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి పూర్తిగా వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు పెండింగ్ లో ఎందుకు పెట్టాల్సి వచ్చిందో అధికారులను వివరణ అడిగారు.భవనాలు,ప్లాట్లు కొనుగోలుచేసేవారు ప్రకటనలు చూసి మోసపోకుండా ఉండేలా చూడటమే రెరా లక్ష్యమని మంత్రి వివరించారు.కేంద్ర చట్టం ప్రకారం రాష్ట్రంలో 2016లో రెరా చట్టం అమల్లోకి వచ్చిందని అప్పటి నుంచి కేంద్రం ఇచ్చిన నిబంధనలు రాష్ట్రంలో తూ,చ.తప్పకుండా అమలుచేసేలా ముందుకు వెళుతున్నామన్నారు.రెరాలో ఇప్పటివరకూ 167 దరఖాస్తులు వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్నాయని కొన్ని దరఖాస్తులు పరిష్కారం కావడం లేదని ఫిర్యాదులు రావడంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్టు చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుంచి 30 మంది క్లయింట్లు, బిల్డర్లు, డెవలపర్లు తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చారు.ఆయా దరఖాస్తుల కు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసినట్టు వివరించారు.పెండింగ్ అప్లికేషన్లు అన్నీ ఈ నెలాఖరులోగా క్లియర్ చేస్తామన్నారు. ఇతర రాష్ట్రాల్లో అమలు చేసిన విధానాలను కూడా కొన్ని పరిశీలించామని రెరా నిబంధనలు మరింత సరళతరం చేసేలా కమిటీ వేసి ముందుకెళ్తామన్నారు. రెరా అనుమతులు ఆఫ్ లైన్ లో కాకుండా ఆన్ లైన్ లో జరిగేలా త్వరలో మార్పులు చేస్తున్నామన్నారు.గత ప్రభుత్వంలో బిల్డర్లు,డెవలపర్లుతో పాటు రియల్ ఎస్టేట్ వ్యాపారులు,ప్రజలు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారని రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ పెరగాలనేది సీఎం లక్ష్యమని...అందుకు అనుగుణంగా భవన,లేఅవుట్ల అనుమతులను సరళతరం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. భవన నిర్మాణాలకు సంబంధించి కొత్తగా రూపొందించిన నిబంధనలను వచ్చే గురువారం జారీ చేస్తామని మంత్రి చెప్పారు. బిల్డర్లు ప్రభుత్వానికి సహకరించాలని కోరారు.తణుకు,తిరుపతిలో టీడీఆర్ బాండ్ల జారీలో అక్రమాలు జరగడంతో వాటితో పాటు కొన్నాళ్లపాటు అన్నిచోట్లా బాండ్ల జారీ నిలిపివేసినట్టు చెప్పారు. తాజాగా ఒకట్రెండు చోట్ల మినహా మిగిలిన అన్నిచోట్లా పెండింగ్ లో ఉన్న టీడీఆర్ బాండ్లను జారీ చేస్తున్నామన్నారు. గత మూడు రోజులుగా ప్రతి రోజూ అన్ని మున్సిపాల్టీల కమిషనర్ లతో టీడీఆర్ బాండ్ల జారీపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నట్లు మంత్రి చెప్పారుతణుకులో టీడీఆర్ కుంభకోణంపై విచారణ పూర్తయిన తర్వాత సీఎం చంద్రబాబుతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న వాటిలో 321 టీడీఆర్ బాండ్ల వెరిఫికేషన్ పూర్తయిందని, మరో 501 టీడీఆర్ ల వెరిఫికేషన్ జరగాల్సి ఉందన్నారు. విశాఖపట్నంలో 184, తిరుపతిలో 153, కర్నూలు లో 93, గుంటూరులో 120, కాకినాడలో 91, రాజమండ్రిలో 50,కడపలో 46,విజయవాడలో 30తో పాటు ఇతర కార్పొరేషన్ లలో మరికొన్ని పెండింగ్ లో ఉన్నాయన్నారు.మొత్తంగా 822 టీడీఆర్ లకు సంబంధించి ఈనెలాఖరుకల్లా జారీ ప్రక్రియ పూర్తిచేస్తామన్నారు.రాష్ట్రంలో అనధికారిక లే అవుట్లు చాలా వరకూ ఉన్నాయని, ఎక్కడెక్కడ ఎన్నెన్ని అక్రమ లే అవుట్లు ఉన్నాయనే దానిపై ఇప్పటికే ఒక క్లారిటీ వచ్చిందన్నారు. అలాంటి అనుమతులు లేని లే అవుట్ల లో ప్లాట్లు కొనడం ద్వారా కొనుగోలుదారులు అనేక ఇబ్బందులు పడతారన్నారు.మరోవైపు భవన,లేఅవుట్ల క్రమబద్ధీకరణపై కోర్టు ఇచ్చిన ఆదేశాలపై ఎలా ముందుకెళ్లాలనే దానిపై అధ్యయనం చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

## దివ్యాంగుల అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తాం.....

**పెద్దపల్లి ప్రతినిధి: పెన్ పవర్:** దివ్యాంగుల అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం తరపున అవసరమైన సంపూర్ణ సహకారం అందజేస్తామని ఎమ్మెల్యే విజయరమణ రావు, ×జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని పెరేడ్ గ్రౌండ్స్ లో స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుతో కలిసి అలింకో సంస్థ నిర్వహించిన క్యాంపులో ఎంపిక కాబడిన దివ్యాంగులకు 27 లక్షల విలువ గల ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నవంబర్ నెలలో అలింకో సంస్థ ద్వారా క్యాంప్ నిర్వహించి పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో అర్హులైన దివ్యాంగుల ను ఎంపిక చేసామని , ఎంపిక కాబడిన దివ్యాంగులకు నేడు 27 లక్షల విలువ చేసే వివిధ ఉపకారణాలను ఉచితంగా పంపిణీ చేయడం జరుగు తుందని అన్నారు. రాబోయే 2 నెలల వ్యవధిలో మరొకసారి క్యాంపు నిర్వహించి ఇంకా ఎవరైనా దివ్యాంగులు పెండింగ్లో ఉంటే వారిని గుర్తించి అవసరమైన పరికరాల పంపిణీకి చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి పాఠశాలను ఆర్.బి.ఎస్.కే బృందాలు పర్యటిస్తూ పిల్లల ఎదుగుదలను రెగ్యులర్ గా మానిటర్ చేస్తున్నారని, ఆరోగ్య సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి వారికి అవసరమైన చికిత్స అందించ డం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## ఛాంపియన్స్ ట్రోఫీ.. పాకిస్థాన్ దిగ్గజ క్రికెటర్‌ను మెంటార్‌గా పట్టేసిన ఆఫ్ఘనిస్తాన్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీ ముందు ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం తీసుకుంది. ఏడేళ్ల తర్వాత జరగనున్న ఈ మెగా టోర్నీకి ఆఫ్ఘనిస్తాన్ జాతీయ జట్టుకు మాజీ పాకిస్థాన్ దిగ్గజ క్రికెటర్ యూనిస్ ఖాన్‌ను బుధవారం( బుధవారం) మెంటార్‌గా నియమించింది. ఈ పాక్ మాజీ క్రికెటర్ ఛాంపియన్స్ ట్రోఫీ ముగిసేవరకు ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు మెంటార్ గా వ్యవహరించనున్నాడు. ఆఫ్ఘనిస్తాన్ జట్టు ఛాంపియన్స్ ట్రోఫీకి అర్హత సాధించడం ఇదే తొలిసారి. టోర్నీ పాకిస్థాన్ లో జరుగుతుండడంతో యూనిస్ ఖాన్ సలహాలు ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు ఎంతగానో ఉపయోగపడతాయి. ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డ్ సీఈఓ నసీబ్ ఖాన్ మాట్లాడుతూ.. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం జాతీయ జట్టుకు తాత్కాలిక మెంటార్‌గా యూనిస్ ఖాన్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం పట్ల ఆఫ్ఘనిస్తాన్ సంతోషిస్తున్నట్లు తెలిపారు. కీలకమైన ఈ టోర్నీకి ముందు యూనిస్ ఖాన్ కు శుభాకాంక్షలు తెలిపారు. అంతర్జాతీయ క్రికెట్ లో పాకిస్థాన్ తరపున యూనిస్ ఖాన్ 118 టెస్టుల్లో 52కి పైగా సగటుతో 10,099 పరుగులు చేశాడు. 265 వన్డేల్లో 7,249 పరుగులు, 25 టీ20ల్లో 442 పరుగులు చేశాడు. 2009లో కరాచీలో శ్రీలంకపై ట్రిపుల్ సెంచరీతో పాటు ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్ లో నంబర్ వన్ స్థానానికి చేరుకున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ తొమ్మిదో ఎడిషన్ ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకు జరుగుతుంది. పాకిస్తాన్‌లోని లాహోర్, కరాచీ, రావల్పిండి ఎనిమిది జట్లు ఆడే ఈ టోర్నమెంట్‌లో మొత్తం 10 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. భారత జట్టు పాల్గొనే మ్యాచ్‌లు దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరుగుతాయి. భారత్, పాకిస్థాన్‌తో పాటు బంగ్లాదేశ్, న్యూజిలాండ్ జట్లు ఒకే గ్రూప్‌లో ఉన్నట్లు పేర్కొంది. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో, మార్చి 2న న్యూజిలాండ్‌తో టీమిండియా తలపడనుంది. ఈ మ్యాచ్‌లన్నీ దుబాయ్ వేదికగానే జరిగే అవకాశం ఉంది. ఒకవేళ టీమిండియా నాకౌట్ దశకు అర్హత సాధిస్తే.. యూఏఈలోనే సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి.

## బోర్డర్-గవాస్కర్ సిరీస్.. పిచ్‌లకు ఐసీసీ రేటింగ్




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య ఇటీవలే ముగిసిన బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో 5 టెస్ట్ మ్యాచ్ లు ఐదు వేదికల్లో జరిగాయి. ఐదు వేదికల పిచ్ లు ఐసీసీ రేటింగ్ ఇచ్చింది. తొలి నాలుగు టెస్టులు జరిగిన పిచ్ లకు వెరీ గుడ్ అని రేటింగ్ ఇచ్చింది. సిడ్నీ వేదికగా జరిగిన చివరి టెస్టు పిచ్ కు మాత్రం సంతృప్తి కరం అని రేటింగ్ ఇచ్చింది. అన్ని టెస్టులు జరిగిన పిచ్ లకు ఐసీసీ మంచి రేటింగ్ ఇవ్వడం విశేషం. పెర్త్ లో తొలి టెస్ట్.. అడిలైడ్ లో రెండో.. బ్రిస్బేన్ లో మూడో టెస్ట్.. మెల్ బోర్న్ లో నాలుగో టెస్ట్.. సిడ్నీలో ఐదో టెస్ట్ జరిగాయి. 5 టెస్ట్ మ్యాచ్ ల సిరీస్ ను ఆస్ట్రేలియా జట్టు 3-1 తేడాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని గెలుచుకుంది. తొలి టెస్ట్ భారత్ గెలవగా.. ఆ తర్వాత నాలుగు టెస్టుల్లో ఆస్ట్రేలియా మూడు టెస్టుల్లో జయభేరి మోగించింది. బ్రిస్బేన్ లో జరిగిన మూడో టెస్ట్ డ్రా గా ముగిసింది. ఈ విజయంతో ఇంగ్లాండ్ లో జరగబోయే వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ ఫైనల్ కు ఆసీస్ అధికారికంగా అర్హత సాధించింది. సౌతాఫ్రికాతో డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడనుంది. మరోవైపు ఈ ఓటమితో భారత్ అధికారికంగా టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ నుంచి నిష్క్రమించింది.పదేళ్ల తర్వాత ఆస్ట్రేలియా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గెలవడం విశేషం. చివరిసారిగా 2014-15 లో ఆస్ట్రేలియా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గెలుచుకుంది. ఈ సిరీస్ కు ముందు భారత్ వరుసగా నాలుగు సార్లు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గెలుచుకుంది. సిరీస్ మొత్తం బౌలింగ్ లో అద్భుతంగా రాణించిన టీమిండియా పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు లభించింది. 2026 బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియా భారత్ కు రానుంది.

## దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా రికార్డు... 74 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి



బవుమా సారథ్యం వహించిన తొలి 9 టెస్టుల్లో ఎనిమిదింట దక్షిణాఫ్రికా గెలుపు

ఈ ఘనత సాధించిన రెండవ కెప్టెన్‌గా రికార్డు

దిగ్గజ క్రికెటర్ల సరసన నిలిచిన బవుమా

**హైదరాబాద్ పెన్ పవర్:** దక్షిణాఫ్రికా జట్టు టెస్ట్ ఫార్మాట్ కెప్టెన్ తెంబా బవుమా ఈమధ్య అదరగొడుతున్నాడు. పరుగుల వరద పారిస్తున్నాడు. వ్యక్తిగత ప్రదర్శనతో పాటు సారథిగానూ అద్భుతాలు సృష్టిస్తున్నాడు. సఫారీలు ఇటీవల పాకిస్థాన్‌పై 2-0 తేడాతో టెస్ట్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయడంతో బవుమా దిగ్గజ ఆటగాళ్ల సరసన చేరాడు. బవుమా కెప్టెన్‌గా వ్యవహరించిన తొలి 9 మ్యాచ్‌ల్లో దక్షిణాఫ్రికా ఏకంగా ఎనిమిది విజయాలు సాధించింది. దీంతో, గత 74 ఏళ్ల టెస్ట్ క్రికెట్ చరిత్రలో బవుమా పేరిట ఒక రికార్డు నమోదయింది. కెప్టెన్‌గా తొలి 9 టెస్టుల్లో అత్యధిక విజయాలు సాధించిన రెండవ ఆటగాడిగా బవుమా నిలిచాడు. తద్వారా... ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్లు వార్విక్ ఆర్మ్‌స్ట్రాంగ్, లిండ్సే హస్సెట్‌ల సరసన చేరాడు.కాగా, ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ పెర్సీ చాప్‌మన్ తొలి 9 టెస్ట్ మ్యాచ్‌లు అన్నింటిలోనూ తన జట్టుని గెలిపించి చరిత్ర సృష్టించి అగ్రస్థానంలో నిలిచాడు. 1921లో చాప్‌మన్ ఈ రికార్డు సాధించాడు. ఇదిలావుంచితే, పాకిస్థాన్‌పై టెస్ట్ సిరీస్ గెలుపుతో దక్షిణాఫ్రికా జట్టు వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. జూన్ నెలలో ఇంగ్లాండ్‌లోని లార్డ్స్ వేదికగా జరగనున్న ఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాతో తలపడనుంది.




## దేవర 2.. ఎన్టీఆర్ ఏం చేస్తాడు..?

ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లే రాసుకుని ఎన్టీఆర్ ఎనర్జీని పర్ఫెక్ట్ గా వాడుకుంటే దేవర 2 హైలెట్ అయ్యే ఛాన్స్ ఉంటుంది. అంతేకాదు దేవర 1 లో మిస్సైన కొన్ని అంశాలను కూడా పార్ట్ 2 లో జాగ్రత్త పడే ఛాన్స్ ఉంటుంది. దేవరలో జాన్వి కపూర్ హీరోయిన్ గా నటించింది. ఆమె పాత్ర కేవలం గ్లామర్ కోసమే అన్నట్టు ఉంది. రిలీజ్ ముందు జాన్వి కపూర్ రెండు పేజీల డైలాగ్ అంటూ ఊరించి సినిమాలో అది మిస్సయ్యే సరికి ఫ్యాన్స్ హర్ట్ అయ్యారు.సో దేవర 2 లో ఎన్టీఆర్ తో పాటు జాన్వి కపూర్ పాత్ర మీద ఎక్కువ ఫోకస్ చేయాలి. దేవర 1కి అనిరుద్ మ్యూజిక్ బాగా వర్క్ అవుట్ అయ్యింది. సినిమా ఈ రేంజ్ సక్సెస్ కు కారణం తెర మీద తారక్ తెర వెనక అనిరుద్ మ్యూజిక్ అన్నట్టు చేశాడు. సో దేవర 2 మీద అతను కూడా హార్డ్ వర్క్ చేయాల్సి ఉంటుంది. ఐతే ప్రస్తుతం ఎన్టీఆర్ వార్ 2 చేస్తున్నాడు. నెక్స్ట్ ప్రశాంత్ నీల్ తో సినిమా సెట్స్ మీదకు వెళు _ంది. ఆ రెండిటితో పాటు దేవర 2 కూడా చేయాల్సి ఉంటుంది. దేవర 2 కొంత భాగం రష్ ఉంది. సో సినిమా పార్ట్ 1 కి పట్టిన టైం పట్టకపోవచ్చు కానీ ఎన్టీఆర్ ఆ సినిమాకు డేట్స్ ఇవ్వాల్సి ఉంది. అది ఎప్పుడు జరుగుతుందో చూడాలి.



ఎన్టీఆర్

కొరటాల శివ కాంబోలో వచ్చిన దేవర పార్ట్ 1 ఫస్ట్ షో టాక్ బాగా లేకపోయినా తారక్ స్టామినాతో ఎలాగోలా సినిమాను లాక్కొచ్చేశాడు. ప్రాఫిట్స్ అండ్ లాస్ విషయాలను పక్కన పెడితే ఎన్టీఆర్ దేవర ఫ్యాన్స్ కి మంచి జోష్ ఇచ్చింది. %===% లో ఎన్టీఆర్ నటించినా కూడా సోలోగా వచ్చి చాలా రోజులు అవుతున్న కారణంగా ఫ్యాన్స్ ఎన్టీఆర్ కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చారు. ఐతే దేవర అనుకున్నంత రేంజ్ కాకపోయినా ఆడియన్స్ ని అలరించింది. ఐతే ఈ సినిమా పార్ట్ 2 కూడా ఉందని తెలిసిందే.

సినిమా సూపర్ హిట్ అయితే పార్ట్ 2 ఎప్పుడా అన్న ఎగ్జైట్ మెంట్ ఉండేది కానీ దేవర 1 ఫైనల్ గా యావరేజ్ సినిమాగా నిలవడంతో పార్ట్ 2 మీద అంత గురి లేదు. ఫ్యాన్స్ కూడా పార్ట్ 2 గురించి అడగట్లేదు. అసలు దేవర 2 కథ ఏముంటుంది. ఎలాగు పార్ట్ 1 లోనే దేవర మృతిచెందాడని చూపించాడు.. కానీ అతన్ని చంపింది ఎవరు అన్నది పార్ట్ 2 లో చూపించాల్సి ఉంటుంది. మరోపక్క అజయ్ వెతుక్కుంటూ వచ్చిన పాత్ర ఏమైంది ఆ కథ కూడా పార్ట్ 2 లోనే ఉంటుంది. చెప్పడానికి చిన్న కథ ఉన్నా దానికి




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com